# వడదెబ్బతో పారిశుద్ధ్య కార్మికుడు మృతి

## కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తుల విజ్ఞప్తి

**మల్హార్, జూన్ 1: (వుదయం ప్రతినిధి)**



చిత్రంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కేసారపు చంద్రయ్య, భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి ఇందారపు చంద్రయ్య

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హార్ మండలంలోని తాడిచెర్ల గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన ఇందారపు చిన్న రాజయ్య(47) వడదెబ్బ తగిలి మృతి చెందాడు.గ్రామ పంచాయతీలో పారిశుద్ధ్య కార్మికునిగా గత కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తున్న చిన్న రాజయ్య శనివారం కూడా ఎప్పటి లాగే విధులు నిర్వహిస్తున్న సమయం లో తీవ్ర ఎండల కారణంగా అస్వస్థతకు గురయ్యాడు. అనంతరం వడదెబ్బ తగలడంతో అక్కడికక్కడే కుప్పకూలిపోయినట్లు స్థానికులు తెలిపారు. కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతూ కన్నీరు మున్నీరయ్యారు.కుటుంబానికి పెద్దదిక్కుగా ఉన్న చిన్న రాజయ్య మృతి చెందడంతో కుటుంబ సభ్యులు తీవ్ర విషాదం లో మునిగిపోయారు. రోజువారీ కూలి పనులతో కుటుంబాన్ని పోషిస్తున్న ఆయన మృతితో కుటుంబం ఆర్థికంగా కూడా ఇబ్బందుల్లో పడిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మృతుడికి వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులు, భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కుటుంబ పోషణ బాధ్యత మొత్తం చిన్న రాజయ్యపైనే ఉండేదని స్థానికులు తెలిపారు. ఆయన ఆకస్మిక మృతితో కుటుంబం దిక్కుతోచని స్థితిలో పడిందని గ్రామస్తులు విచారం వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు కేసారపు చంద్రయ్య మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ప్రభుత్వం తరపున బాధిత కుటుంబానికి అండగా ఉంటామని పేర్కొన్నారు. మృతుడి కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందించడంతో పాటు కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉపాధి కల్పించాలని గ్రామ ప్రజలు, స్థానిక నాయకులు విజ్ఞప్తి చేశారు.

# రాయపట్నంలో ముగిసిన ధాన్యం కొనుగోళ్లు అధికారులకు ఘన సన్మానం



**ధర్మపురి,జూన్ 1(వుదయం ప్రతినిధి):**

ధర్మపురి మండలం రాయపట్నం గ్రామంలో వరి కొనుగోలు ప్రక్రియ విజయవంతంగా ముగిసింది. ఎటువంటి ఇబ్బందులు లేకుండా, పారదర్శకంగా కొనుగోళ్లు పూర్తి చేసినందుకు గాను గ్రామ సర్పంచ్ రాందేని మొగిలి,ఉప సర్పంచ్, పాలకవర్గం ఆధ్వర్యంలో అధికా రులను ఘనంగా సత్కరించారు. కేవలం 28 రోజుల్లోనే 34వేల684 క్వింటాళ్ల ధాన్యాన్ని సేకరించి రికా ర్డు స్థాయిలో కొనుగోళ్లు పూర్తి చే శారు.ఈ ప్రక్రియను విజయవం తం చేసిన ఎంఆర్ఓ, ఎంపీడీఓ, ఏఓ, ఏఈఓ, ప్యాక్స్ సీఈఓ, కొనుగోలు కేంద్రం ఇన్‌చార్జిలను సర్పంచ్ శాలువాలతో సత్కరించి అభినందించారు.కొనుగోళ్లు సజా వుగా సాగేలా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ,రైతులకు అండగా నిలిచిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు గ్రామ రైతాంగం ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రైతులు స్వీట్లు పంపిణీ చేసి ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 148 ఫిర్యాదులు

**నిజామాబాద్, జూన్ 01 :**



ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 148 ఫిర్యాదులు అందాయి. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్లు కిరణ్ కుమార్, భుజంగరావు, డీఆర్ఓ గీత, జిల్లా పరిషత్ సీఈఓ సాయాగౌడ్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, డీపీఓ శ్రీనివాస్, డీఆర్డీఓ సాయన్న, బోధన్ ఏసీపీ శ్రీనివాస్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అక్రమ మొరం తవ్వకాలపై చీతా ఫోర్స్ మెరుపు దాడి

# ఒక జేసీబీ , ఐదు ట్రాక్టర్లు స్వాధీనం

**నిజామాబాద్, వుదయం, జూన్ 01:**



అక్రమ మైనింగ్ మరియు సహజ వనరుల అక్రమ రవాణాను అరికట్టేందుకు ఏర్పాటు చేసిన చీతా ఫోర్స్ బృందం ప్రత్యేక నిఘా మరియు తనిఖీలు నిర్వహిస్తోంది.ఈ క్రమంలో సోమవారం రోజు కమ్మర్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని బషీరాబాద్ గ్రామ శివారులో గల కాడి చెరువు వద్ద అక్రమంగా మొరం తవ్వకాలు జరుగుతున్నాయనే విశ్వసనీయ సమాచారం మేరకు చీతా ఫోర్స్ సిబ్బంది ఆకస్మికంగా మెరుపు దాడి నిర్వహించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసు బృందం అక్కడ అక్రమంగా మొరం తవ్వి తరలిస్తున్న కార్యకలాపాలను గుర్తించింది. తనిఖీల సందర్భంగా మొరం తవ్వకాల కోసం వినియోగిస్తున్న ఒక జేసీబీ యంత్రం మరియు మొరాన్ని రవాణా చేస్తున్న ఐదు ట్రాక్టర్లను అధికారులు పట్టుకొని స్వాధీనం చేసుకున్నారు. అక్రమ తవ్వకాల ద్వారా ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలిగించడమే కాకుండా పర్యావరణ సమతుల్యతకు భంగం కలిగించే చర్యలకు పాల్పడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునే దిశగా అధికారులు ముందుకు సాగుతున్నారు. చీతా ఫోర్స్ చేపట్టిన ఈ దాడి ద్వారా అక్రమ మైనింగ్ కార్యకలాపాలకు అడ్డుకట్ట పడటంతో పాటు, ఇలాంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారికి గట్టి హెచ్చరికగా నిలిచింది. స్వాధీనం చేసుకున్న జేసీబీ మరియు ఐదు ట్రాక్టర్లను తదుపరి విచారణ మరియు చట్టపరమైన చర్యల నిమిత్తం కమ్మర్‌పల్లి పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ గారికి అప్పగించారు.ఈ సందర్భంగా పోలీసు అధికారులు మాట్లాడుతూ, నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో అక్రమ మొరం, ఇసుక, మట్టి తవ్వకాలు మరియు రవాణాపై ప్రత్యేక నిఘా కొనసాగుతోందని, ప్రభుత్వ సహజ వనరులను అక్రమంగా దోచుకునే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు తమ పరిసర ప్రాంతాల్లో ఇలాంటి అక్రమ కార్యకలాపాలు గమనించినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించి సహకరించాలని కోరారు.

# చేవెళ్ల డిక్లరేషన్ వెంటనే అమలు చేయాలి

**మంథని, జూన్ 1 వుదయం ప్రతినిధి**

### దళిత బంధు నిధులు విడుదల చేయకుంటే పాదయాత్ర చేస్తాం

### దళితులను ఓటర్లుగా మాత్రమే చూస్తున్న రాజకీయ పార్టీలు




కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలలో భాగంగా ఇచ్చినటువంటి చేవెళ్ల డిక్లరేషన్ వెంటనే అమలు చేయాలని దళిత బంధు డివిజన్ రాష్ట్ర అధ్యక్షులు కోయిల మహేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మంథని ప్రెస్ క్లబ్ లో దళిత బంధు రాష్ట్ర క్రమశిక్షణ కన్వీనర్ గద్దల శంకర్, మంథని డివిజన్ అధ్యక్షుడు ఉట్ల శ్రీను ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షులు మహేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం దళితులపైన కపట ప్రేమ చూపిస్తుందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో దళిత మంత్రులు దళితులపైన కనీసం పట్టింపు లేకుండా ఉండడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. దళిత బంధు నిధులు విడుదల చేయకుంటే రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర ప్రారంభం చేస్తామని హెచ్చరించారు. మేనిఫెస్టో కమిటీ చైర్మన్, మంత్రి శ్రీధర్ బాబు దళిత బంధు నిధుల విడుదలలో జోక్యం చేసుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించాలని కోరారు. లేనిపక్షంలో మంథని నియోజకవర్గం కమాన్పూర్ నుండి పాదయాత్ర ప్రారంభం చేస్తామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా దళిత మంత్రుల నియోజకవర్గంలో మొదలు కొని పాదయాత్ర అన్ని నియోజకవర్గంలో చేస్తామని విధివిధానాలు ప్రకటించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి వెంటనే దళిత బంధు నిధులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఆర్లస్వామి భూపాలపల్లి జిల్లా దళిత బంద్ ఉపాధ్యక్షులు పులి రామన్న, రాష్ట్ర కార్యదర్శి మంతెన సమ్మ య్య, కళాకారుల పెద్దపెల్లి జిల్లా అధ్య క్షులు దుబాసి శీను, డివిజన్ నాయకులు మేకల వెంకటస్వామి, మడిపల్లి శంకర్, జూల రమేష్, నల్లాల మల్లేష్, వడ్డేపల్లి రమేష్, రత్న రమేష్ ,రత్న, ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మంథని కోర్టు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా లక్ష్మీప్రసాద్



**మంథని జూన్ 01 వుదయం ప్రతినిధి**

మంథని అడిషనల్ సెషన్ కోర్టు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా వేముల లక్ష్మి ప్రసాద్ సోమవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డి పేటకు చెందిన లక్ష్మి ప్రసాద్ 1996లో న్యాయవాద వృత్తి చేపట్టారు. 1998 లో ఏ పీ పిగా ఎన్నికయ్యారు. సిరిసిల్ల జిల్లా అదనపు సెషన్స్ జిల్లా కోర్టు, ఏ సి బీ కోర్టు లో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా పని చేశారు. సాధారణ బదిలీల్లో భాగంగా మంథని కోర్టు కి బదిలీపై వచ్చారు. లక్ష్మి ప్రసాద్ కు కోర్టు సిబ్బంది, పోలీసులు పుష్పగుచ్ఛాలు ఇచ్చి స్వాగతం పలికారు.

## ప్రమాదవశాత్తు కింద పడి వ్యక్తికి తీవ్ర గాయాలు



**ధర్మారం, జూన్ 01:( వుదయం ప్రతినిధి )**

ప్రమాదవశాత్తు కాలు జారి ఇంటి పై నుండి పడిన ఘటనలో ఓ వ్యక్తికి తీవ్ర గాయాలు అయిన ఘటన సోమవారం మండలంలోని కొత్తూరు గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికుల సమాచారం మేరకు కొత్తూరు గ్రామానికి చెందిన మామిడి శ్రీనివాస్ (50) అనే వ్యక్తి తన ఇంటి పైన కరెంటు వైర్ ను సరిచేస్తుండగా ప్రమాదవశాత్తు కాలు జారి కింద పడడంతో తలభాగం లో తీవ్ర గాయాలయ్యి, అపస్మారక స్థితి లోకి వెళ్లాడు ఘటనా స్థలం తీవ్ర రక్త స్రావం తో భీకర వాతావరణం ఉండడంతో స్థానికులు 108 అంబులెన్స్ కు సమాచారం అందించారు.

## ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ



**మంథని జూన్ 01 వుదయం ప్రతినిధి**

మంథని ఆర్టిసి బస్టాండ్ లో ఉన్న ప్రయాణికులకు మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ ఆదేశాల మేరకు పుట్టలింగమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు పిల్లి సత్తయ్య సహకారంతో ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల అధ్యక్షుడు ఎగోళం శంకర్ గౌడ్ మాట్లాడుతూ పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పుట్ట మధన్న బస్టాండులో పిల్ల తల్లులు తమపిల్లకు పాలు ఇవ్వడానికి ప్రత్యేకంగా ఒక చిన్న రూము ను చాలా సంవత్సరాల క్రితమే ఏర్పాటు చేయడం జరిగిందని ఇప్పుడు ఇప్పుడు దానిముందు మజ్జిగ పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని వారు అన్నారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మా కడుపు కొట్టకండి....

**ధర్మపురి, జూన్ 1 (వుదయం ప్రతినిధి):**

### ఇసుక అక్రమాల ఆరోపణల్లో నిజం లేదు

### ధర్మపురి ట్రాక్టర్ యూనియన్ ఆవేదన



మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ చేసిన ఇసుక దందా ఆరోపణలపై ధర్మపురి ట్రాక్టర్ యూనియన్ తీవ్రంగా స్పందించారు. ఇసుక రవాణా ద్వారా తాము ఎవరికీ లంచాలు ఇవ్వడం లేదని, గత ప్రభుత్వాల హయాంలో ఎలా జరిగిందో, ఇప్పుడు కూడా అలాగే పారదర్శకంగా నడుస్తోందని స్పష్టం చేశారు. మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ దయచేసి 500 ట్రాక్టర్ల కుటుంబాల పొట్ట కొట్ట వ ద్దంటూ యూనియన్ ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ మేరకు సోమవారం ధర్మపురిలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో యూనియన్ ప్రతినిధులు మాట్లా డుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వాల హయాంలో అధికారులు ఉన్నప్పు డు ట్రాక్టర్లు ఏ విధంగా నడిచాయో ఇప్పు డు కూడా అదే విధంగా నడుస్తున్నా యని వారు స్పష్టం చేశారు.గతంలో మేము ఎవరికీ డబ్బులు ఇవ్వలేదు. ఇప్పుడు కూడా మంత్రి లక్ష్మణ్ కుమార్ కు గానీ, మరెవరికి గానీ ఒక్క రూపా యి ఇవ్వడం లేదు.అని యూని యన్ నాయకులు తేల్చి చెప్పారు.తాము పూర్తిగా ప్రభుత్వ సహకారంతోనే, నిబంధనల ప్రకారమే ట్రాక్టర్లు నడి పించు కుంటున్నామని వెల్లడించారు. స్థానికంగా తాము తీస్తున్న ఇసు కను ప్రభుత్వ సీసీ రోడ్లకు,ఇందిరమ్మ ఇళ్ల కు,లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు మాత్రమే తరలిస్తున్నామని వారు పేర్కొన్నారు. ఒకవేళ తాము స్థానికంగా ఇసుక తీయడం ఆపేస్తే కాళేశ్వరం నుంచి ఇసుక తెప్పిం చుకోవాల్సి వస్తుందని, అక్కడ ఒక టిప్పర్ ఇసుకకు రూ. 30 వేల వరకు ఖర్చవుతుందని తెలిపారు. అదే జరిగితే ధర్మపురి పరిసర ప్రాంతా ల్లో మధ్యతరగతి కుటుం బాలు ఇల్లు కట్టుకోవడం తలకు మించిన భారంగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. తాము కేవలం రూ. 1300 నుంచి రూ. 1500 లకే ఇసుకను అందిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటు న్నామని తెలిపారు.కూలీ పనులకే తప్ప కోట్లు సంపాదించలేదు.మేము ఇసుక రవాణా చేసి ఎకరాల భూములు కొనలేదు. మేడలు,మిద్దెలు కట్టలేదు.కేవలం పొట్టకూటి కోసం, బట్టకోసం మాత్ర మే ఈ వృత్తిని నమ్ము కుని బతుకు తున్నాం.ట్రాక్టర్లు నడవ కపోతే తిం డికి కూడా కష్టమయ్యే కుటుంబాలు ఎన్నో ఉన్నాయి. అంద రికీ ఫైనాన్స్ ఈఎంఐలు ఉన్నాయి. ట్రాక్టర్లు నడవక పోతే ఫైనాన్స్ కంపెనీల వారు బండ్లను గుంజుకుపోయే ప్రమాదం ఉంది.గత ప్రభుత్వంలో ఉన్నవాళ్లు తమ కు ఏ విధంగా సహ కరించారో, ఇప్పుడున్న వాళ్లు కూడా అలాగే సహకరిస్తున్నారని, ఇందులో ఎలాంటి రాజకీయాలు లేదా లంచాల కు తావులేదని స్పష్టం చేశారు. తాము స్వయం ఉపాధి నమ్ముకుని బతుకుతు న్నామని, 500 కుటుంబాల జీవనోపా ధిని దెబ్బతీసేలా అసత్య ఆరోపణలు చేయవద్దని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు యూనియన్ సభ్యులు విజ్ఞప్తి చేశారు.

# రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు ముస్తాబైన పరేడ్ గ్రౌండ్

**నిజామాబాద్, జూన్ 01 :**



తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్ ను అన్ని విధాలుగా ముస్తాబు చేశారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్లు కిరణ్ కుమార్, భుజంగరావు, డీ.ఆర్.ఓ గీత ఇప్పటికే అధికారులతో సమీక్ష నిర్వహించి వేడుకల నిర్వహణ ఏర్పాట్లపై దిశా నిర్దేశం చేశారు. ఈ వేడుకలకు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఉదయం 8.00 గంటలకు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించనున్నారు. అంతకుముందు వినాయకనగర్ లోని అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ అమరవీరులకు ముఖ్య అతిథితో పాటు ప్రజాప్రతినిధులు, అధికారులు శ్రద్ధాంజలి ఘటించనున్నారు. రాష్ట్ర అవతరణ వేడుకలలో లోటుపాట్లకు తావులేకుండా, పరేడ్ మైదానాన్ని సుందరంగా ముస్తాబు చేశారు. ప్రభుత్వం అట్టహాసంగా ఈ వేడుకలను చేపడుతున్న నేపథ్యంలో మరింత విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు.

# రాష్ట్ర క్రీడా పాఠశాలకు సహన్య ఎంపిక



**ధర్మపురి, జూన్ 1(వుదయం ప్రతినిధి):**

రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచి, ప్రతిష్టాత్మక రాష్ట్ర క్రీడా పాఠశాలలో ప్రవేశం సాధించిన గండికోట సహన్యను గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు ఘనంగా సన్మా నించారు. స్థానిక అరబిందో పాఠ శాలలో చదువుతున్న చిన్నారి సహన్య సాధించిన విజయానికి గుర్తుగా గ్రామ మాజీ సర్పంచ్ పలిగిరి వసుంధర సత్యం ఆమెను శాలువా, మెమొంటో, చిరుకాను కతో ఘనంగా సత్కరించి అభినం దించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మాట్లాడుతూ నేటి తరం పిల్లలు చదువుతో పాటు ఆటల్లో నూ రాణించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. క్రీడల్లో రాణించడం వల్ల ఉజ్వల భవిష్యత్తు లభిస్తుందని,ఉన్నత విద్యా సంస్థల్లో ప్రవేశాలకు, ఉద్యోగ అవకాశాల సాధనకు క్రీడా కోటా ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. క్రీడ లు శారీరక, మానసిక ఉల్లాసానికి, ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి.గ్రామీణ ప్రాంత విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదిగేందు కు ఈ క్రీడా పాఠశాల ప్రవేశం ఒక చక్కని ముందడుగు. ఇలాంటి ప్రతిభావంతులైన క్రీడాకారులను ప్రోత్సహించడానికి మా వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందన్నారు. గ్రామ పేరును రాష్ట్ర స్థాయిలో నిలబెట్టిన చిన్నారి సహ న్యను, ఆమెకు సహకరించిన తల్లి దండ్రులను, పాఠశాల యాజమా న్యాన్ని ఈ సందర్భంగా గ్రామ స్తులు ప్రత్యేకంగా అభినందించారు.

# జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో ప్రతిభ కనబర్చిన బండి ప్రతిష్ఠ

**మల్హార్, జూన్ 1: (వుదయం ప్రతినిధి)**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామానికి, చెందిన విద్యార్థిని బండి ప్రతిష్ఠ జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షలో ప్రతిభ కనబర్చి గ్రామానికి గర్వకారణంగా నిలిచింది. నిన్న విడుదలైన జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో బండి ప్రతిష్ఠ ప్రెప్ ఎస్సీ విభాగంలో 213వ ర్యాంక్ సాధించింది. కఠినమైన పోటీ ఉన్న ఈ పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబరచి ర్యాంక్ సాధించడం పట్ల కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. చిన్ననాటి నుంచే చదువుపై ఆసక్తి కనబరుస్తూ కష్టపడి చదివిన ప్రతిష్ఠ ఈ విజయాన్ని సాధించిందని ఉపాధ్యాయులు తెలిపారు. భవిష్యత్తులో ఉన్నత విద్యను అభ్యసించి మంచి స్థాయికి చేరుకోవాలని గ్రామ పెద్దలు ఆశీర్వదించారు.ప్రతిష్ఠ సాధించిన విజయంపై పలువురు అభినందనలు తెలియజేస్తూ, గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఆమె ఆదర్శంగా నిలిచిందన్నారు.

# చిన్నారుల భవిష్యత్తుకు అంగన్వాడీలు బాటలు వేయాలి



**పెద్దపల్లి, జూన్ 1: (వుదయం కరస్పాండెంట్)**

చిన్నారులే రేపటి భారత పౌరులని, వారి విద్యాభివృద్ధి, ఆరోగ్య పరిరక్షణకు అంగన్వాడీ కేంద్రాలు కీలకంగా పనిచేస్తున్నాయని దుబ్బపల్లి సర్పంచ్ ఎర్రవెల్లి కృష్ణవేణి నరేష్‌రావు పేర్కొన్నారు.సోమవారం మంథని మండలంలోని దుబ్బపల్లి అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచ్ కృష్ణవేణి నరేష్‌రావు చిన్నారులకు యూనిఫాంలు, బాలామృతం పంపిణీ చేశారు. ప్రతి చిన్నారికి రెండు జతల యూనిఫాంలు అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలోని అర్హులైన ప్రతి చిన్నారి అంగన్వాడీ కేంద్రాల సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పిల్లల్లో పోషకాహార లోపం లేకుండా తెలంగాణ ప్రభుత్వం బాలామృతం పంపిణీ చేస్తోందని తెలిపారు. పిల్లలు ఆరోగ్యంగా, విద్యావంతులుగా ఎదిగి భవిష్యత్తులో మంచి పౌరులుగా నిలవాలని ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అంగన్వాడీ కేంద్రాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో విద్య, వైద్యం, సంక్షేమ రంగాలకు పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పాలకవర్గ సభ్యులు, అంగన్వాడీ టీచర్, ఆయా, పిల్లల తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# జూన్ 5లోగా ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలి.. లేకుంటే భారీ ధర్నా: బీఆర్ఎస్



**నాగిరెడ్డిపేట, వుదయం**

నాగిరెడ్డిపేట మండలంలోని గోపాల్ పేట్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతుల సమస్యలపై పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ, మంత్రి మరియు ఎమ్మెల్యే ఇటీవల సందర్శించిన గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాల్లో రైతుల ధాన్యాన్ని జూన్ 5వ తేదీలోగా పూర్తిగా కొనుగోలు చేస్తే ఎమ్మెల్యేకు బీఆర్ఎస్ పార్టీ తరపున పాలాభిషేకం చేస్తామని ప్రకటించారు.అయితే గడువులోగా ధాన్యం కొనుగోలు పూర్తి కాకపోతే జూన్ 6వ తేదీన రైతుల సమక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు, ధర్నా కార్యక్రమాలు చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. రైతులు పండించిన పంటను కొనుగోలు చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, దీనివల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు.అలాగే గత వర్షాకాలంలో కొట్టుకుపోయిన పటేల్ చెరువు కట్ట, నాగిరెడ్డిపేట బ్రిడ్జి తదితర అభివృద్ధి పనులను తాము ఎప్పుడూ అడ్డుకోలేదని స్పష్టం చేశారు. మండలంలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు ఏమిటో ప్రజలకు, విలేకరులకు వివరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుర్రాల సిద్దయ్య, పీఏసీఎస్ మాజీ చైర్మన్ రాజిరెడ్డి, గోపాల్‌పేట్ గ్రామ సర్పంచ్ వంశీకృష్ణ గౌడ్, మాజీ ఆత్మకూరు ఎంపీటీసీ మోతే శ్రీనివాస్, వాడి సర్పంచ్ మహేందర్, ధర్మారెడ్డి, ఉపసర్పంచ్ జయరాజ్, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి యాదగిరి, పార్టీ నాయకులు అంజయ్య, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ ఎన్నికల హామీ అమలు..

## నవ వధువుకు నగదు సహాయం అందజేత



**బెజ్జూర్, ( వుదయం ప్రతినిధి )**

సర్పంచ్ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు మురళిగూడ గ్రామంలో వివాహం చేసుకున్న ఓ ఆడబిడ్డకు గ్రామ సర్పంచ్ పోరితేటి వెంకటేష్ రూ.5,116 నగదు సహాయం అందజేశారు. గ్రామంలోని నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే తన లక్ష్యమని సర్పంచ్ వెంకటేష్ పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు, యువకులు, గ్రామ పెద్దలు పాల్గొని సర్పంచ్ సేవలను అభినందించారు.ఈ కార్యక్రమం లో నాయకులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# పరేడ్ రిహార్సల్స్‌ను పరిశీలించిన జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా

**వికారాబాద్, జూన్ 01: (వుదయం జిల్లా ప్రతినిధి);**



తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ పరేడ్ రిహార్సల్‌స్‌ను పరిశీలించిన జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని జూన్ 2వ తేదీన జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించబోయే అధికారిక కార్యక్రమాల కోసం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న పరేడ్ యొక్క రిహార్సల్‌స్‌ను వికారాబాద్ జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా, ఈ రోజు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా పరేడ్ ప్రదర్శనను దగ్గరుండి గమనించిన ఎస్పీ, వేడుకలను అత్యంత ప్రతిష్టాత్మకంగా, క్రమశిక్షణతో నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని, విధుల్లో ఎలాంటి అలసత్వాన్ని సహించేది లేదని స్పష్టం చేశారు.రిహార్సల్స్ అనంతరం ఎస్పీ మాట్లాడుతూ "తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం అనేది రాష్ట్ర ప్రజలందరికీ ఎంతో పవిత్రమైన, గర్వకారణమైన రోజు. ఈ వేడుకల్లో పోలీస్ శాఖ తరఫున నిర్వహించే పరేడ్ అత్యంత ఆకర్షణీయంగా, గౌరవప్రదంగా ఉండాలని ఎస్పీ తెలిపారు. కవాతులో పాల్గొనే ప్రతి ఒక్క పోలీస్ అధికారి, సిబ్బంది తమ వృత్తిపరమైన నైపుణ్యాన్ని, క్రమశిక్షణను ప్రదర్శించాలని,సమయపాలన పాటిస్తూ, అంకితభావంతో పనిచేసి పరేడ్‌ను విజయవంతం చేయాలని ఎస్పీ ఆదేశించారు.వికారాబాద్ జిల్లా పోలీస్ పక్షాన ఈ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని రకాల బందోబస్తు ఏర్పాట్లు పూర్తి చేసినటట్లు ఎస్పీ పేర్కొన్నారు.అనంతరం వేదిక పరిసర ప్రాంతాలను, ట్రాఫిక్ నియంత్రణ మార్గాలను పరిశీలించిన ఎస్పీ, అధికారులకు పలు కీలక సూచనలు జారీ చేశారు. వేడుకలకు వచ్చే ప్రజాప్రతినిధులు, విఐపిలు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు భద్రతా చర్యలు చేపట్టాలని, వాహనాల పార్కింగ్ విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపినారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన అమరవీరులకు నివాళులర్పించే అమరవీరుల స్తూపం వద్దకూ ప్రముఖులు, ప్రజాప్రతినిధులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున, కట్టుదిట్టమైన, బందోబస్తు ఏర్పాటు చేయాలని ఎస్పీ గారు అధికారులను ఆదేశించారు. అక్కడ ఎలాంటి ఇబ్బంది కల్గకుండా బారికేడ్లను ఏర్పాటు చేయాలని సూచించారు. బందోబస్త్ తో పాటు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని తెలిపినారు. ఇట్టి కార్యక్రమం లో వికారాబాద్ డీఎస్పీ అంజయ్య, AR డీఎస్పీ వీరేష్, వికారాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ రఘు కుమార్, RI నాగరాజు, ఇతర అధికారులు పాల్గొనడం జరిగింది.

# చిట్టీల మోసం: గద్వాలలో బాధితుల ఆందోళన

**.గద్వాల జూన్ 01 (వుదయం బ్యూరో)**



జోగులాంబ గద్వాల జిల్లాలో చిట్టీల పేరుతో జరిగినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న భారీ ఆర్థిక మోసం రోజురోజుకూ కొత్త కోణాలను వెలుగులోకి తెస్తోంది. మల్దకల్ మండలం బిజ్వారం గ్రామంలో ప్రారంభమైన ఈ వ్యవహారం, ఇప్పుడు జిల్లా కేంద్రం గద్వాల పట్టణానికి సైతం విస్తరించినట్లు సమాచారం. ప్రాథమిక అంచనాల ప్రకారం రూ.5 కోట్లకు పైగా నగదు ఈ చిట్టీల వ్యవహారంలో చిక్కుకున్నట్లు తెలుస్తుం డగా, బాధితుల సంఖ్య పెరుగుతుం డటంతో నష్టం మరింత అధికంగా ఉండే అవకాశాలు కనిపిస్తున్నాయి.నమ్మకాన్ని పెట్టుబడిగా మార్చిన వ్యూహంస్థానికంగా వ్యాపారవేత్తగా పేరున్న ఓ వ్యక్తి, పరిచయాలు మరి నమ్మకాన్ని ఆసరాగా చేసుకుని పలువురిని చిట్టీలలో సభ్యులుగా చేర్చుకున్నట్లు బాధితులు ఆరోపిస్తున్నారు. ఆకర్షణీయమైన లాభాలు, సమయానికి చెల్లింపులు చేస్తాననే హామీలతో గ్రామీణ ప్రాంతాలతో పాటు గద్వాల పట్టణంలోని మధ్యతరగతి కుటుంబాలను కూడా ఈ చిట్టీల్లో భాగస్వాములను చేసినట్లు సమాచారం.ఒక్కొక్కరుగా బయటపడుతున్న బాధితులుఇప్పటివరకు బిజ్వారం గ్రామానికే పరిమిత మైందని భావించిన ఈ వ్యవహారంలో గద్వాల పట్టణానికి చెందిన పలువురు బాధితులు కూడా ముందుకు వస్తున్నారు. గృహిణులు, చిన్న వ్యాపారులు, ఉద్యోగు లు తమ పొదుపు సొమ్మును చిట్టీల్లో పెట్టుబడిగా పెట్టినట్లు చెబుతున్నారు. కొందరు అప్పులు చేసి మరీ డబ్బులు చెల్లించగా, ఇప్పుడు ఆ సొమ్ము తిరిగి వస్తుందో లేదో తెలియని పరిస్థితి నెలకొంది.కుటుంబాలపై తీవ్ర ప్రభావంఏళ్ల తరబడి కష్టపడి కూడబెట్టిన పొదుపు ఒక్కసారిగా చేతులు దాటిపోవడంతో అనేక కుటుంబాలు ఆందోళనకు గురవుతు న్నాయి. పిల్లల చదువులు, వివాహాలు, అత్యవసర అవసరాల కోసం దాచుకున్న సొమ్ము మాయమవడంతో బాధితులు తీవ్ర మనోవేదన వ్యక్తం చేస్తున్నారు. కొందరు ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోగా, మరికొం దరు అప్పుల భారంతో సతమతమవు తున్నట్లు తెలుస్తోంది. పోలీసులను ఆశ్రయించనున్న బాధితులుఈ వ్యవహారంపై గద్వాల పట్టణానికి చెందిన బాధితులు కూడా పోలీసులను ఆశ్రయించేందుకు సిద్ధమవుతున్నారు. ఇప్పటివరకు అధికారికంగా ఫిర్యాదులు అందలేదని పోలీసులు చెబుతున్నప్పటికీ, ఫిర్యాదులు అందిన వెంటనే కేసు నమోదు చేసి సమగ్ర దర్యాప్తు చేపడతామని వెల్లడించినట్లు సమాచారం. దర్యాప్తులో తేలాల్సిన అంశాలుఈ చిట్టీల వ్యవహారం ఎంతకాలంగా కొనసాగుతోంది? మొత్తం ఎంతమంది సభ్యులు ఉన్నారు? వాస్తవంగా ఎంత మొత్తం వసూలు చేశారు? ఇతర ప్రాంతాలకు కూడా ఈ మోసం విస్తరిం చిందా? అనే ప్రశ్నలకు సమాధానాలు పోలీసుల దర్యాప్తులోనే తేలనున్నాయి. ప్రస్తుతం వెలుగులోకి వస్తున్న వివరాలు మాత్రం జిల్లాలో ఆర్థిక వర్గాల్లో తీవ్ర కలకలం రేపుతున్నాయి. చిట్టీల పేరుతో జరిగినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఈ భారీ వ్యవహారం, అధికారిక విచారణ ప్రారంభమైతే మరిన్ని సంచలన విషయాలు బయటపడే అవకాశం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

# ప్రజావాణి సమస్యల సత్వర పరిష్కారంపై దృష్టి సారించాలి



**జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

**సంగారెడ్డి, జూన్ 01:--వుదయం**

ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమానికి వచ్చే ప్రతి ఫిర్యాదును బాధ్యతగా స్వీకరించి, నిర్ణీత గడువులో పరిష్కరించాలని సూచించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని గ్రీవెన్స్ హాల్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లతో కలిసి కలెక్టర్ ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుంచి వివరాలు తెలుసుకుని, సమస్యల పరిష్కారం కోసం సంబంధిత శాఖల అధికారులకు తగిన సూచనలు జారీ చేశారు. జిల్లాలో డివిజన్ వారీగా, కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమాల్లో మొత్తం 73 ఫిర్యాదులు అందినట్లు అధికారులు తెలిపారు. అందులో కలెక్టరేట్‌కు 38, సంగారెడ్డి డివిజన్‌కు 05, ఆందోల్ డివిజన్‌కు 01, నారాయణఖేడ్ డివిజన్‌కు 9, జహీరాబాద్ డివిజన్‌కు 20 ఫిర్యాదులు అందినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమం లో అడిషనల్ కలెక్టర్లు సంగీత, పాండు, జిల్లా అధికారులు, రెవెన్యూ అధికారులు,, మున్సిపల్ కమిషనర్లు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ గుండె చప్పుడు ఈటెల రాజేందర్

**బీజేపీ రాష్ట్ర నాయకులు పంజా విజయ్ కుమార్**

**మెదక్ జిల్లా వుదయం ప్రతినిధి**



బీజేపీ అధికారమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న ప్రజానాయకుడని అలాంటి నాయకుడిపై ఇటీవల కొందరు రాజకీయ స్వార్థ ప్రయోజనాల కోసం నిరాధార ఆరోపణలు, దుష్ప్రచారాలను తాము తీవ్రంగా ఖండిస్తున్నామని టీబీజేపీ రాష్ట్ర నాయకులు పంజా విజయ్ ఒక ప్రకటనలో తెలిపారు.ప్రజల్లో రోజురోజుకు పెరుగుతున్న ఆదరణను చూసి ఓర్వలేక కొందరు అసత్య ప్రచారాలకు తెరలేపడం దురదృష్టకరమని అయన అన్నారు .రాజేంద్ర తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు ప్రతిరూపం. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ, ప్రజల గొంతుకగా నిలుస్తూ, తెలంగాణ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న నాయకుడు. ఆయన రాజకీయ జీవితం పదవుల కోసం కాదు, ప్రజల కోసం అంకితమైన సేవా ప్రయానమని అలాంటి నాయకుడిపై అసత్య ప్రచారాలు తాత్కాలికం...ప్రజల విశ్వాసం శాశ్వతం...రాజేంద్ర గారి నాయకత్వం తెలంగాణ భవిష్యత్తుకు భరోసా అన్నారు.రాజేందర్ బీజేపీ అధికారమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న ప్రజానాయకుడని అలాంటి నాయకుడిపై ఇటీవల కొందరు రాజకీయ స్వార్థ ప్రయోజనాల కోసం నిరాధార ఆరోపణలు, దుష్ప్రచారాలను తాము తీవ్రంగా ఖండిస్తున్నామని టీబీజేపీ రాష్ట్ర నాయకులు పంజా విజయ్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజల్లో రోజురోజుకు పెరుగుతున్న ఆదరణను చూసి ఓర్వలేక కొందరు అసత్య ప్రచారాలకు తెరలేపడం దురదృష్టకరమని అయన అన్నారు .రాజేంద్ర తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు ప్రతిరూపం. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ, ప్రజల గొంతుకగా నిలుస్తూ, తెలంగాణ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న నాయకుడు. ఆయన రాజకీయ జీవితం పదవుల కోసం కాదు, ప్రజల కోసం అంకితమైన సేవా ప్రయానమని అలాంటి నాయకుడిపై అసత్య ప్రచారాలు తాత్కాలికం...ప్రజల విశ్వాసం శాశ్వతం... రాజేంద్ర నాయకత్వం తెలంగాణ భవిష్యత్తుకు భరోసా అన్నారు.

# సీఎం పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు

**హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి**

**గద్వాల జూన్ 01 (వుదయం ప్రతినిధి)**



జూరాల ప్రాజెక్టు, గుద్దెందొడ్డి రిజర్వాయర్, తదితర పరిశీలించడానికి వస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈనెల 4న సీఎం రేవంత్ రెడ్డి ధరూరు మండలంలోని జూరాల ప్రాజెక్టు, గుద్దెందొడ్డి రిజర్వాయర్, తదితర పరిశీలించడానికి జిల్లాలో పర్యటిస్తున్న నేపథ్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు, వనపర్తి ఎస్పీ సునీత రెడ్డితో కలిసి ప్రాజెక్టు తదితర పరిసర ప్రాంతా సమీపంలోని రేవులపల్లి గ్రామం జెన్కో క్వార్టర్స్ లో, రామాలయం పక్కన ఉన్న ఎక్కడైనా కిందకు వేలాడుతున్న విద్యుత్ తీగలు ఉంటే సరి చేయించాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. అవసరమైన చోట బారికేడ్లతో పాటు ఇతర ఏర్పాట్లను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. ఈ పర్యటనలో గద్వాల మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంతు, అదనపు కలెక్టర్ మధుమోహన్, ఆర్డీవో శ్రీనివాసరావు, డిఎస్పి మొగిలయ్య, ఇరిగేషన్ ఈఈ సంజీవ్ ప్రసాద్, ఆర్ అండ్ బి ఈఈ ప్రగతి, విద్యుత్ శాఖ ఎస్ఈ శ్రీనివాస్ రెడ్డి, ఇతర అధికారులు, తదితరులున్నారు.

# లంచం లేనిదే ల్యాండ్ సర్వే లేదూ..!

**పెరుగుతున్న గట్ల పంచాయతీలు.. 'చేయి' తడిపితేనే సర్వే!**
**నెలల తరబడి కార్యాలయాల చుట్టూ రైతుల ప్రదక్షిణలు**
**లంచం చెల్లించిన వారికే ప్రాధాన్యం అన్న ఆరోపణలు**
**సకాలంలో సర్వేలు లేక ముదురుతున్న భూ సరిహద్దు వివాదాలు**
**ఏసీబీ వలలో సర్వేయర్ చిక్కినా మారని వ్యవహారశైలి**

**గద్వాల, జూన్ 01 (వుదయం)**



జోగులాంబ గద్వాల జిల్లాలో భూమి రైతుకు ప్రాణాధారం. అలాంటి భూముల సర్వే ప్రక్రియ జిల్లాలో రైతులకు నరక యాతనగా మారిందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. భూ సరిహద్దుల నిర్ధారణ, గట్ల వివాదాల పరిష్కారం, వారసత్వ మార్పులు, భూ వినియోగ మార్పిడి (కన్వర్షన్) వంటి కీలక పనులకు సర్వే తప్పనిసరి అయినప్పటికీ, సంబంధిత అధికారుల నిర్లక్ష్యం కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. దరఖాస్తులు సమర్పించి నెలలు గడుస్తున్నా సర్వేలు పూర్తి కాకపోవడంతో అన్నదాతలు కార్యాలయాల చుట్టూ తిరుగుతూ నిరాశ చెందుతున్నారు.ముడుపులు' ఇస్తేనే కదులుతున్న వ్యవస్థ!భూముల కొలతలు, సరిహద్దు రాళ్ల ఏర్పాటు, రికార్డుల సవరణ కోసం దరఖాస్తు చేసుకున్న రైతులను సర్వేయర్లు నెలల తరబడి నిరీక్షింపజేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.కొందరు రైతులు చెప్పిన వివరాల ప్రకారం, 'చేయి తడిపితేనే' పనులు వేగంగా పూర్తవుతున్నాయన్న అభిప్రాయం గ్రామీణ ప్రాంతాల్లో బలంగా వినిపిస్తోంది. ఆర్థికంగా బలహీనమైన రైతుల దరఖాస్తులు పెండింగ్‌లో పడుతుం డగా, డబ్బులు చెల్లించిన వారి పనులు మాత్రం ప్రాధాన్యంగా పూర్తవుతున్నాయన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఎకరానికి రూ.2 వేల నుంచి రూ.5 వేల వరకు, పట్టణ శివార్లు, రియల్ ఎస్టేట్ డిమాండ్ అధికంగా ఉన్న ప్రాంతాల్లో ఎకరానికి రూ.10 వేల వరకు అక్రమంగా వసూలు చేస్తున్నట్లు పలువురు రైతులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ యంత్రాంగం నుంచి సరైన సహకారం అందకపోవడంతో కొందరు రైతులు అదనపు భారం మోస్తూ ప్రైవేట్ సర్వేయర్లను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ముదురుతున్న గట్ల పంచాయతీలుసర్వేలు సకాలంలో పూర్తి కాకపోవడం గ్రామీణ ప్రాంతాల్లో కొత్త సమస్యలకు దారితీస్తోంది. భూ సరిహద్దులు స్పష్టంగా నిర్ధారణ కాకపోవడంతో పొరుగు రైతుల మధ్య గట్ల వివాదాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. చిన్నచిన్న తగాదాలు క్రమంగా పెద్ద ఘర్షణలకు దారితీస్తూ గ్రామాల్లో ఉద్రిక్త పరిస్థితులు సృష్టిస్తు న్నాయి. కొన్ని ప్రాంతాల్లో శాంతిభద్రతల సమస్యలు తలెత్తుతున్నప్పటికీ, రెవెన్యూ, సర్వే విభాగాలు స్పందనలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి.ఏసీబీ వలలో చిక్కినా మారని తీరుజిల్లాలో సర్వే వ్యవస్థలో నెలకొన్న అవినీతి ఆరోపణలకు ఇటీవల వెలుగులోకి వచ్చిన ఘటన అద్దం పడుతోంది. వడ్డేపల్లి మండలంలో భూ సర్వే నిర్వహించేందుకు ఓ రైతు నుంచి రూ.10 వేల లంచం డిమాండ్ చేసి, స్వీకరిస్తుండగా మండల సర్వేయర్‌ను అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఈ ఘటన జోగులాంబ గద్వాల జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశ మైనప్పటికీ, క్షేత్రస్థాయిలో పరిస్థితుల్లో గణనీయమైన మార్పు కనిపించడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఫిర్యాదులకు ముందుకు రావాలి భూముల సర్వే కోసం ఎవరైనా అధికారులు లేదా సర్వేయర్లు డబ్బులు డిమాండ్ చేస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ చెల్లించవద్దని అధికారులు సూచిస్తున్నారు. బాధిత రైతులు వెంటనే ఉన్నతాధికారులు లేదా అవినీతి నిరోధక శాఖకు ఫిర్యాదు చేయాలని కోరుతున్నారు. లంచం అడిగే అధికారులపై శాఖాపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని రెవెన్యూ అధికారులు స్పష్టం చేస్తున్నారు.రైతుల ప్రశ్నలకు సమాధానం ఎప్పుడు?భూమి సమస్యల పరిష్కారానికి కీలకమైన సర్వే ప్రక్రియలో జాప్యం, అవినీతి ఆరోపణలు, అధికారుల నిర్లక్ష్యం రైతాంగాన్ని తీవ్రంగా కలవరపెడు తున్నాయి. భూ వివాదాలు మరింత ముదరకముందే సర్వే వ్యవస్థను గాడిలో పెట్టి, పారదర్శకంగా సేవలు అందించాలన్న డిమాండ్ రైతుల నుంచి బలంగా వినిపిస్తోంది. జిల్లా యంత్రాంగం ఈ సమస్యపై ఎంత త్వరగా స్పందిస్తుందన్నదే ఇప్పుడు రైతాంగం ఎదురుచూస్తున్న ప్రశ్న.

# పేటలో ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించిన జిల్లా కలెక్టర్



**నారాయణపేట జూన్01 (వుదయం ప్రతినిధి)**

నారాయణ పేట జిల్లా కేంద్రంలో నిర్మాణాలు పూర్తయిన మూడు ఇందిరమ్మ ఇండ్లను సోమవారం జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక ప్రారంభించారు. పేట మున్సిపాలిటీ పరిధిలోని 3 వ వార్డులో ఉజ్జెల్లీ నర్సమ్మ, 4 వ వార్డులో వరలక్ష్మి, 9వ వార్డులో దాసరి కమల శ్రీ లకు చెందిన ఇందిరమ్మ ఇండ్లను జిల్లా కలెక్టర్ పుర చైర్ పర్సన్ కొండా శ్వేతా సత్య యాదవ్ తో కలిసి ప్రారంభించారు. లబ్ధిదారులు కలెక్టర్ తో పాటు అతిథులను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ నూతన ఇంటి యజమానులకు శుభాకాంక్షలు తెలిపారు. కొత్త ఇంటి ప్రవేశం చేసిన వేళ లబ్ధిదారులకు కలిగిన అనుభూతి, వారి పిల్లలు, చదువు, కుటుంబ సభ్యుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ శంకర్ నాయక్, పుర వైస్ చైర్ పర్సన్ మంజుల, వార్డు కౌన్సిలర్లు మహేశ్, గొల్ల రవితేజ యాదవ్, రాజేష్ ఘట్, హౌసింగ్ ఏ ఈ గౌస్, వార్డు ఆఫీసర్ దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# లింగంపల్లి చౌరస్తా నుంచి నాలా మీదుగా బ్రిడ్జి

**- రూ.4 కోట్లతో పనులు మంజూరు**
**- దశాబ్దాల అమీన్పూర్ వాసుల కల సాకారం**
**- అభివృద్ధి చేసి ఓట్లు వేసిన ప్రజల రుణం తీర్చుకుంటా**
**- మెదక్ ఎంపీ రఘునందన్ రావు**

**అమీన్పూర్ (వుదయం):**



జాతీయరహదారిపై లింగంపల్లి చౌరస్తా నుంచి అమీన్పూర్ వరకు నేరుగా రోడ్ సౌకర్యం కావాలన్న అమీన్పూర్ వాసుల ఆకాంక్ష ను త్వరలో సాకారం చేయనున్నామని మెదక్ ఎంపీ రఘునందన్ రావు అన్నారు. సోమవారం లింగంపల్లి చౌరస్తా వద్ద నాలా పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఏడాది చివరలోలింగంపల్లి చౌరస్తా నుంచి అమీన్పూర్ మీదుగా సుల్తాన్పూర్ లోని రింగ్ రోడ్ ఎగ్జిట్ వరకు రేడియల్ రోడ్ నిర్మాణాన్ని తక్షణం చేపట్టాలని ghmc కమిషనర్ ఆర్ వీ కన్నన్ తో కలిసి స్థల పరిశీలన చేసిన విషయాన్ని గుర్తు చేశారు నాలాగా మారిన చిన్న వాగులో ఆక్రమణలు తొలగించి వాగుపై బ్రిడ్జి నిర్మించాలని...అమీన్పూర్ కు హైవే నుంచి నేరుగా రహదారి సౌకర్యం కల్పించాలని..భెల్ చౌరస్తాలో హైవే నుంచి రింగ్ రోడ్ వరకు నేరుగా రహదారి నిర్మాణం ప్రధాన లక్ష్యమని ఆయనకు వివరించిన తరువాత పలు దఫాలు అధికారులతో సమావేశమై దీర్ఘకాలంగా ఉన్న ఈ డిమాండ్ ను వందరోజుల్లో పూర్తి చేయాలని కమిషనర్ ను కోరగా ఆయన సానుకూలంగా స్పందించారని,వెంటనే కార్యాచరణ ప్రారంభించారని అధికారులను ఆదేశించారని తెలిపారు. ఫలితంగా వాగుపై బ్రిడ్జి నిర్మాణానికి నాలుగు కోట్ల రూపాయలు మంజూరు చేయించడం జరిగిందని తెలిపారు.ఈ రహదారి పూర్తయితే అమీన్పూర్,సుల్తాన్పూర్,బొల్లారం ప్రాంతంలోని ప్రజలతో పాటు శేరిలింగంపల్లి వాసులకు సైతం రింగ్ రోడ్ ప్రయాణం మరింత సులభతరం అవుతుందని తెలిపారు.ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు నిరంతరం కృషిచేస్తున్నామని తెలిపారు.అభివృద్ధి చేసి ఓట్లు వేసి గెలిపించిన ప్రజల రుణం తీర్చుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి,శేరిలింగంపల్లి బీజేపీ ఇంచార్జ్ రవికుమార్ యాదవ్,దిశ కమిటీ సభ్యులు కాసాల సుధాకర్,బీజేపీ నాయకులు ఎడ్ల రమేష్,,రాచమల్ల సంతోష్ గౌడ్,వివిధ కాలనీల నాయకులు,ప్రజలు పాల్గొన్నారు

# నిందితుడిని కఠినంగా శిక్షించాలి

**టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్**

**నారాయణపేట జూన్01 (వుదయం ప్రతినిధి)**



నారాయణపేట్ జిల్లాలో మైనర్ బాలిక మృతి చెంద డం అత్యంత బాధాకరమైన సంఘటన అని టి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు గవినోళ్ల శ్రీనివాస్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఆమె మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, ఆమె కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ ఘటనకు కారణమైన వ్యక్తుల పై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుని, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని ప్రభు త్వాన్ని, పోలీసు అధికారుల ను డిమాండ్ చేశారు. దర్యాప్తును వేగవంతంగా, పారదర్శకంగా నిర్వహించి నిజానిజాలను వెలికితీయా లని కోరారు.బాధిత కుటుంబానికి అవసరమైన సహాయం, రక్షణ, న్యాయం అందేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలనీ డిమాండ్ చేశారు.

# పీర్లపల్లిలో 'ఖేతి బచావో అభియాన్' ప్రారంభం

**వరి అవశేషాల దహనం నివారణపై గ్రామసభ ఏకగ్రీవ తీర్మానం**

**సిద్దిపేట/జగదేవపూర్, జూన్ 1 (వుదయం ప్రతినిధి)**

సిద్ధిపేట జిల్లా జగదేవపూర్ మండల పరిధిలోని పీర్లపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో సోమవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో 'ఖేతి బచావో అభియాన్' వ్యవసాయాన్ని రక్షించండి ఉద్యమం కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు. సర్పంచ్ శ్రీ ఓంప్రకాష్ అధ్యక్షతన నిర్వహించిన ఈ గ్రామసభలో, పర్యావరణానికి నష్టం చేకూర్చే వరి అవశేషాల (కూళ్ల) దహనాన్ని పూర్తిగా నివారించాలని గ్రామస్తులు ఏకగ్రీవంగా తీర్మానించారు.ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి వసంతరావు మాట్లాడుతూ.. రైతులు వరి అవశేషాలను తగులబెట్టడం వల్ల భూమిలో ఉన్న సూక్ష్మజీవులు నశించి నేల సారం తగ్గుతుందని, వాయు కాలుష్యం పెరుగుతుందని హెచ్చరించారు. వాటిని కాల్చకుండా నేలలోనే కలిపి దున్నడం ద్వారా సేంద్రియ పదార్థాలుగా మార్చుకోవాలని సూచించారు. మార్కెట్‌లో మంచి ధరలు లభించే సన్న రకాల వరి సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని, రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి ద్రవ రూప యూరియా, ద్రవ రూప డి.ఎ.పి ల వినియోగాన్ని ప్రోత్సహించాలన్నారు. పంటల వైవిధ్యీకరణలో భాగంగా రైతులు ఆయిల్ పామ్ (జాజి ఆయిల్) సాగు వైపు మొగ్గు చూపాలని కోరారు. రసాయన ఎరువుల అధిక వినియోగాన్ని తగ్గించి, నేల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం. సహజ సిద్ధ, రసాయన రహిత వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడం. గ్రామ పంచాయతీ పరిధిలో కనీసం 25 శాతం వ్యవసాయ విస్తీర్ణాన్ని ప్రకృతి వ్యవసాయం కిందకు తీసుకురావడం.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మల్లికార్జున రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ రవీందర్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, వ్యవసాయ విస్తరణ అధికారి సమత మరియు స్థానిక రైతులు పాల్గొన్నారు.

# జహీరాబాద్ లొ పర్యటించి న దామోదర రాజనరసింహ



**జహీరాబాద్ జూన్ 1 (వుదయం ప్రతినిధి )**

జహీరాబాద్ నియోజకవర్గం లో మంత్రి దామోదర రాజనరసింహ ఆదివారం పర్యటించారు వారు పలు సమస్య ల విషయల పై అధికారులను అడిగితెలుసుకొన్నారు అందులో భాగంగా మధ్యాహ్న భోజనం పథకం జహీరాబాద్ లోని ఎస్ ఏ జీ సంఘం మహిలలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆరా తీశారు ఈ కార్యక్రమం లొ రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు డా. ఉజ్వల్ రెడ్డి పాల్గోని రాష్ట్ర మంత్రివర్యులకు వివరించారు .జహీరాబాద్ స్వయం సహాయక బృందాలు మధ్యాహ్న భోజన సంఘాలకు చెందిన మహిళలు గత 15 ఏళ్లుగా ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం వండి పెడుతున్నారు అకస్మాత్తుగా ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా వారిని తొలగించి, ఈ పథకాన్ని అక్షయపాత్ర సంస్థకు అప్పగించారు దీనితో జహీరాబాద్‌లో వంట చేసుకునే మహిళలు తీవ్ర నిరుద్యోగ సమస్యలు ఎదుర్కొన్నారు.మహిళల బృందం డా. ఉజ్వల్ రెడ్డి నివాసంలో కలిసి తమ గోడు విన్నవించారు. ఆయన వెంటనే ఈ విషయాన్ని మంత్రి దామోదర్ రాజనర్సింహ దృష్టికి తీసుకెళ్లారు. మంత్రి స్పందించి జిల్లా కలెక్టర్‌కు వెంటనే ఆదేశాలు జారీ చేశారు *"పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం వంట కేవలం స్వయం సహాయక బృందాల మహిళలతోనే చేయించాలి అని జహీరాబాద్ మధ్యాహ్న భోజన సంఘం మహిళలు రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహ కి, డా. ఉజ్వల్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు, మున్సిపాలిటీ కౌన్సిలర్ మహమ్మద్ జమీలుద్దీన్ ,అశ్విన్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# జెఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో సెయింట్ ఆంథోనీస్ విద్యార్థిని ప్రతిభ

**సంగారెడ్డి, జూన్ 1: వు దయం.**



విడుదలైన జెఈఈ అడ్వాన్స్‌డ్2026 ఫలితాల్లో సెయింట్ ఆంథోనీస్ జూనియర్ కళాశాల విద్యార్థిని కేతావత్ త్రిష జాతీయ స్థాయిలో 12,710వ ర్యాంకు సాధించి కళాశాలకు గర్వకారణంగా నిలిచింది.విద్యార్థిని సాధించిన ఈ విజయంపై కళాశాల ఛైర్మన్ డా. ఈ. సాల్మోన్ రెడ్డి అభినందనలు తెలిపారు. అలాగే కళాశాల ప్రిన్సిపల్ ఈ. జ్యోతిరెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ ఈ. జయబాల రెడ్డి విద్యార్థినిని సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. జాతీయ స్థాయిలో ఉత్తమ ర్యాంకు సాధించడం పట్ల కళాశాల అధ్యాపక బృందం హర్షం వ్యక్తం చేస్తూ కేతావత్ త్రిషను అభినందించింది. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించింది.

# ఇందిరమ్మ ఇండ్లు పథకాల ప్రొసీడింగ్ పత్రాలను అందజేసిన

**ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి**

**గద్వాల జూన్ 01 (వుదయం ప్రతినిధి)**



జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయిన వారికి గద్వాల నియోజక వర్గంలోని అన్ని మండలాలు, గద్వాల పట్టణం సంబంధించిన అర్హులైన ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం ఎమ్మెల్యే చేతుల మీదుగా గద్వాల నియోజకవర్గం 160 మంది అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు పత్రాలను అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల ప్రకారం ఆరు గ్యారెంటీలో భాగంగా ఇప్పటికే రెండు గ్యారెంటీలను పూర్తి చేయడం జరిగింది. మహిళా ఫ్రీ, 500 రూపాయల సబ్సిడీ గ్యాస్ సిలిండర్ల, 200 యూనిట్ల ఉచిత కరెంటు, రైతులకు రైతు రుణమాఫీ రైతు బంధు, రేషన్ కార్డులు, సన్న బియ్యం, అందించడం జరుగుతుందని తెలిపారు. గద్వాల నియోజకవర్గంలో దాదాపుగా 500 పైగా లబ్ధిదారులు ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేసుకొని గృహప్రవేశాలు కూడా చేయడం జరిగింది. ఇంకా 2000 మంది పైగా లబ్ధిదారులు 80% ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పనులు పూర్తి కావడం జరిగిందని తెలిపారు. త్వరలోనే జూన్ రెండున తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో రెండో విడత ఇందిరమ్మ ఇల్లు ప్రతి నియోజకవర్గానికి 2000 చొప్పున కేటాయించడం జరుగుతుంది అని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇల్లు రాని వాళ్ళు ఎవరు కూడా అపోహలకు చెందవద్దండి దశలవారీగా ప్రతి అరులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు కచ్చితంగా ఇప్పిస్తామని తెలిపారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కొరకు ప్రభుత్వం అహర్నిశలు కృషి చేయడం జరుగుతుంది రైతులు పండించిన వరి ధాన్యమును ప్రభుత్వం కొనుగోలు చేయడం జరిగిందని అని అన్నారు. మొక్కజొన్న కూడా ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతుల ఖాతాలో నిన్ననే డబ్బులు నమోదు కావడం జరిగింది అని పేర్కొన్నారు. భవిష్యత్తులో గద్వాల నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చెందే విధంగా నా వంతు కృషి చేయడం జరుగుతుంది తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, జిల్లా సీనియర్ నాయకులు, అధికారులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# "పొగాకు వద్దు - ఆరోగ్యమే ముద్దు" అంటూ ర్యాలీ నిర్వహించిన




**వైద్య, ఆరోగ్య సిబ్బంది**

**మానపాడు జూన్ 01 (వుదయం ప్రతినిధి)**

జాతీయ పొగాకు నియంత్రణ కార్యక్రమం"పై మానోపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రము నందు అవగాహన కార్య ఒక స్లో పాయిజన్ అని, సిగరెట్, బీడీ, గుట్కా, ఖైనీ, జర్దా వాడటం వల్ల నోటి క్యాన్సర్, ఊపిరితిత్తుల క్యాన్సర్, గొంతు క్యాన్సర్, గుండెపోటు, పక్షవాతం, బిపి, షుగర్ వంటి అసాంక్రమిక వ్యాధులు వస్తున్నాయని తెలిపారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం పొగాకు వల్ల ప్రతి 6 సెకన్లకు ఒకరు చనిపోతున్నారు. COTPA2003 చట్టం ప్రకారం బహిరంగ ప్రదేశాల్లో పొగాకు ఉత్పత్తులు అమ్మకూడదు. 18 సంవత్సరాల లోపు పిల్లలకు ని చేతుల్లోనే ఉంది. ఈ రోజే పొగాకును వదిలేయండి" అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్సిడి , సూపర్‌వైజర్, ఎమ్ ఎల్ హెచ్ పి, ఏ ఎన్ ఎమ్ లు, ఆశా కార్యకర్తలు, గ్రామ సర్పంచ్, వార్డు మెంబర్లు, పాఠశాల విద్యార్థులు, యువకులు, మహిళలు పాల్గొన్నారు. అనంతరం గ్రామ వీధుల్లో "పొగాకు వద్దు ఆరోగ్యమే ముద్దు" అంటూ ర్యాలీ నిర్వహించారు. మనో పాడు గ్రామాన్ని "పొగాకు రహిత గ్రామం"గా తీర్చిదిద్దుతామని గ్రామస్తులు ప్రతిజ్ఞ చేశారు.

# నాణ్యమైన ఆయిల్ పామ్ మొక్కలు సిద్ధం చేయాలి : జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

## ప్రభుత్వ భూముల వివరాలను సమగ్రంగా సిద్ధం చేయాలని ఆదేశం

## ఇంటిగ్రేటెడ్ స్కూల్ పనులు వేగవంతం చేయాలని సూచన



పెద్దపల్లి, జూన్ 1: (వుదయం కరస్పాండెంట్) : ఆయిల్ పామ్ సాగు విస్తరణకు అవసరమైన నాణ్యమైన మొక్కలను సిద్ధం చేసి రైతులకు అందుబాటులో ఉంచాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. సోమవారం సుల్తానాబాద్ మండలంలోని రెబ్బల్‌దేవ్‌పల్లి ఆయిల్ పామ్ ప్రైమరీ, సెకండరీ నర్సరీలను, ఎలిగేడు మండలంలోని ర్యాకల్‌దేవ్‌పల్లి ప్రభుత్వ భూములను, నిర్మాణంలో ఉన్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా రెబ్బల్‌దేవ్‌పల్లి గ్రామంలో 48 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ఆయిల్ పామ్ నర్సరీని పరిశీలించిన కలెక్టర్, రాబోయే ఖరీఫ్ సీజన్‌కు అవసరమైన మేర నాణ్యమైన మొక్కలను సిద్ధం చేసి రైతులకు సరఫరా చేయాలని సూచించారు. గత సంవత్సరం 40 వేల మొక్కలను ఇతర జిల్లాలకు సరఫరా చేసినట్లు అధికారులు వివరించగా, ప్రస్తుతం 20 వేల మొక్కలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. దీనిపై స్పందించిన కలెక్టర్ వెయ్యి ఎకరాలకు అవసరమైన మొక్కలను సిద్ధంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఎలిగేడు మండలం ర్యాకల్‌దేవ్‌పల్లి పరిధిలోని ప్రభుత్వ భూములను పరిశీలించిన కలెక్టర్, మండలంలోని ప్రభుత్వ భూముల పూర్తి వివరాలను సమగ్రంగా సిద్ధం చేసి సమర్పించాలని తహసీల్దార్‌కు సూచించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్, ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా నాణ్యతతో పనులు చేపట్టాలని, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ పర్యటనలో హార్టికల్చర్ అధికారులు ఎస్. మహేష్, జ్యోతి, తిరుమల ఆయిల్ పామ్ ప్రైవేట్ లిమిటెడ్ సీఈఓ కేశ్ కళ్యాణ్కర్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ మనందరి సామాజిక బాధ్యత: జిల్లా కలెక్టర్ రాజర్షి షా

ఆదిలాబాద్: పర్యావరణ పరిరక్షణ అనేది మనందరి సామాజిక బాధ్యత అని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. 'ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక' పర్యావరణ పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాబోయే 99 రోజుల్లో జిల్లా వ్యాప్తంగా అడవులను రక్షించడం, ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్క నాటి దానిని బాధ్యతగా కాపాడటం వంటి పనులను ఉద్యమంలా చేపట్టాలని పిలుపునిచ్చారు. తద్వారా జిల్లాలో పచ్చదనాన్ని పెంపొందించి, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని సృష్టించవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ప్రత్యేక ప్రణాళికలో ముఖ్యంగా జల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టడం జరుగుతుందని, నీటి వృథాను అరికట్టి, ప్రతి నీటి బొట్టును అత్యంత విలువైనదిగా భావించి పొదుపు చేయాలని కోరారు. అలాగే ప్లాస్టిక్ రహిత జీవితాన్ని అలవర్చుకోవడంలో భాగంగా ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించి, రీసైక్లింగ్ పద్ధతులను పాటించాలని సూచించారు. భూమిపై ఉన్న ప్రతి జీవిని రక్షిస్తూ జీవ వైవిధ్యాన్ని కాపాడుకోవడం మనందరి ప్రాథమిక కర్తవ్యమని గుర్తుచేశారు. గ్లోబల్ వార్మింగ్, వాతావరణ మార్పులను అదుపు చేయడానికి కార్బన్ ఉద్గారాలను తగ్గించి మన భవిష్యత్తును కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. "పచ్చదనం పెంచుదాం – పర్యావరణాన్ని కాపాడుదాం" అనే నినాదంతో సాగుతున్న ఈ 99 రోజుల సుదీర్ఘ కార్యాచరణలో జిల్లా ప్రజలు, యువత, స్వచ్ఛంద సంస్థలు పెద్ద ఎత్తున భాగస్వాములు అయి, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం పర్యావరణ పరిరక్షణపై అధికారులతో కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించి, కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఆర్.ఎస్. చిత్రు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, జిల్లా అటవీ అధికారి ప్రశాంత్ బాజీరావు పాటిల్, జడ్పీ సీఈఓ రవి, అటవీ, వివిధ శాఖల అధికారులు, పాల్గొన్నారు.

# బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన ఏనుగు మనోహర్ రెడ్డి



కోరుట్ల జూన్ 01 (వుదయం ప్రతినిధి) కథలాపూర్ మండలం సిరికొండ గ్రామానికి చెందిన కథలాపూర్ మండల పరిషత్ మాజీ వైస్ ఎంపీపీ నాంపల్లి లింబాద్రి తల్లి నాంపల్లి గంగూబాయి ఇటీవల మరణించగా సోమవారం వారి కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన భారత రాష్ట్ర సమితి పార్టీ సీనియర్ నాయకులు వేములవాడ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏనుగు మనోహర్ రెడ్డి ఈ పరామర్శ లి మాజీ సింగల్ విండో చైర్మెన్ దేవరాజు బొడిగె అనిల్ గౌడ్ గుడిసె దేవరాజు గుడిసె అనిల్ తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ...




కోరుట్ల జూన్ 01 (వుదయం ప్రతినిధి) కథలాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తేదీ 1 6 2026 సోమవారం అడ్మిషన్ తీసుకున్న విద్యార్థిని విద్యార్థులకు కళాశాల ప్రాంగణంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నూతన సిలబ స్ తో కూడిన ఉచిత పాఠ్యపుస్తకాలను పంపిణీ చేయడం జరిగింది ఇట్టి సదవకాశాన్ని కథలాపూర్ మండల పరిసర గ్రామాల పదవ తరగతి పాస్ అయిన విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ కోరారు అలాగే ఇట్టి కళాశాలలో ఎంపీసీ బైపీసీ సీఈసీ హెచ్ఈసి ఇంగ్లీష్ తెలుగు మీడియం గ్రూపులలో అడ్మిషన్లు పొందవచ్చునని తెలిపారు ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ కే అచ్యుత రాజ్ కళాశాల గ్రంథ పాలకులు లైబ్రేరియన్ పి రమేష్ అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# కన్నతల్లిని ఇంట్లోంచి గెంటేసిన కర్కష కొడుకు...

### - సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ సాయంతో ఆర్డీవో కు ఫిర్యాదు... - కేసు నమోదు...



జగిత్యాల జూన్ 01 (వుదయం ప్రతినిధి) జగిత్యాల పట్టణ తులసి నగర్ కు చెందిన ఎడ్ల నర్సమ్మ (80) అనే వృద్ధ తల్లిని కొడుకు హనుమాన్లు చిత్ర హింసలకు గురి చేసి ఇంట్లోంచి వెళ్ళ గొట్టాడని సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ను ఆశ్రయించింది హరి అశోక్ కుమార్ సాయంతో ఈ మేరకు జగిత్యాల ఆర్డీఓ కు ఫిర్యాదు చేయగా వృద్ధుల సంరక్షణ కింద కేసు నమోదు చేశారు అనంతరం అ వృద్ధ తల్లి విలేకరులకు రోదిస్తూ గోడు వినిపించింది నా కొడుకు హనుమండ్లు కోడలు మంజుల మనుమడు సంజీవ్ గత 4 ఏళ్ల నుండి నన్ను కొడుతూ ఇంటి లోనుంచి వెళ్లి పోవాలని నాకు తినడానికి తిండి పెట్టక హింసలకు గురి చేస్తూ సోమవారం ఇంటిలో నుంచి గెంటి వేషాడని నన్ను నా ఇంటిలో ఉండేటట్లు నా కొడుకు నుంచి పోషణ వైద్య ఖర్చులు ఇప్పించాలని ఏడుస్తు తెలిపింది వృద్ధురాలి వెంట సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షులు న్యాయవాది హరి అశోక్ కుమార్ వృద్ధుల సంరక్షణ కాన్సిలియేషన్ అధికారి పి హన్మంత్ రెడ్డి ప్రతినిధులు గౌరిశెట్టి విశ్వనాథం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

# ప్రజావాణి ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలి..

### - పలు సమస్యలపై వినతులు స్వీకరించిన ఆర్డిఓ జి నరసింహారావు

### - ప్రజావాణి ఫిర్యాదుల సంఖ్య 5

కోరుట్ల జూన్ 01 (వుదయం ప్రతినిధి) ప్రజావాణి ఆర్జీలపై సమగ్ర విచారణ జరిపి సమస్యలను త్వరగా పరిష్కరించాలని కోరుట్ల రెవెన్యూ డివిజన్ అధికారి జి నరసింహారావు ఆదేశించారు తేదీ 1 6 2026 సోమవారం ఆర్డిఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు వినతులను స్వీకరించారు ఈ సందర్భంగా ఆర్డీవో జి నరసింహారావు మాట్లాడుతూ పలు సమస్యల పరిష్కారం కోరుతూ డివిజన్ కేంద్రంతో పాటు పలు మండలాల నుండి ప్రజలు సమస్యలను విన్నవించుకోవడానికి ప్రజావాణికి వస్తారని అధికారులు వారి శాఖల వారీగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వివరించడంతోపాటు సమస్యలపై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలన్నారు ఆర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు కాగా తేదీ 1 6 2026 సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం ఐదు ఫిర్యాదులు వినతులు వచ్చాయని వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు ఐదు ఫిర్యాదులలో రెవెన్యూ కు సంబంధించినవి నాలుగు మున్సిపల్ శాఖకు సంబంధించిన ఒక వినతి వచ్చాయని వాటిని వెంటనే సంబంధిత అధికారులు పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు ఇట్టి ప్రజావాణి కార్యక్రమం ప్రతి సోమవారం ఉదయం 10 గంటల 30 నిమిషాల నుండి 1 గంట 30 నిమిషాల వరకు జరుగునన్నారు ఇట్టి కార్యక్రమం నందు డివిజన్ స్థాయి అధికారులు డిఎల్పిఓ డివై డి ఎంహెచ్ఓ ఎడిఎ డి ఈ ఎలక్ట్రిసిటీ సిడిపిఓ తాహసిల్దార్స్ డిఈ ఆర్ అండ్ బి డిఈఈ ఆర్ డబ్ల్యు ఎస్ డిఈ హౌసింగ్ ఏ ఎస్ సి డి ఓ ఏ బి సి డి ఓ ఏ టి డి ఓ పాల్గొన్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తాసిల్దారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# 16 నెలలుగా నివేదిక ఇవ్వని "డిపివో" చీకోటి మదన్ మోహన్

### రాష్ట్ర కమీషనర్ ఆదేశాలు భే ఖాతర్

### చర్య కోసం జిల్లా కలెక్టర్ కు పిర్యాదు



కోరుట్ల జూన్ 01 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లా పంచాయతీ అధికారి చీకోటి మదన్ మోహన్ 16నెలలుగా నివేదిక ఇవ్వక జాప్యం చేస్తున్నారని ఆరోపిస్తూ సోమవారం జిల్లా కలెక్టర్ కు ప్రజా వాణిలో కోరుట్ల పట్టణానికి చెందిన చుక్క గంగారాజం పిర్యాదు చేశారు 2025 సెప్టెంబర్ లో రాష్ట్ర పంచాయతీ రాజ్ కమీషనర్ జారీ చేసిన ఆదేశాలను సైతం జిల్లా పంచాయతీ అధికారి భే ఖాతర్చేశారని ఆరోపించారు ఈ సందర్భంగా ఆయన విలేఖరులతో మాట్లాడుతూ కోరుట్ల మండలంలోని అయిలాపూర్ పంచాయతీ కార్యదర్శి పై 2025 మార్చి 3న జిల్లా పంచాయతీ అధికారికి పిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు కోరుట్ల ఎంపివో విచారణ అనంతరం పంచాయతీ కార్యదర్శి కి షోకాజ్ నోటీసులు జారీ చేశారు సంజాయిషీ స్వీకరించిన డిపివో చట్ట పరమైన చర్యకై జిల్లా కలెక్టర్ కు నివేదిక సమర్పించాల్సి ఉంది కానీ జగిత్యాల జిల్లా పంచాయతీ అధికారి చీకోటి మదన్ మోహన్ నేటి వరకూ ఎలాంటి నివేదిక సమర్పించ కాల యాపన చేస్తున్నారని చుక్క గంగారాజం తెలిపారు అనేక మార్లు పిర్యాదులు చేస్తూ ప్రత్యక్షంగా డిపోవో ను కలిసినా ఫలితం లేదని ఆవేదన వ్యక్తం చేశారు డిపివో చేస్తున్న కాలయాపన పై తనకు పలు అనుమానాలు కలుగుతున్నాయని జిల్లా కలెక్టర్ కు సోమవారం ఇచ్చిన పిర్యాదులో చుక్క గంగారాజం పేర్కొన్నారు

# ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా...

### వార్డు ప్రజలకు ఏ ఇబ్బంది ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలి...

### ప్రజా సమస్యల పరిష్కారమే మా లక్ష్యం...

### 31 వ వార్డు కౌన్సిలర్ ఏలుగురి శ్వేత కిరణ్



కోరుట్ల జూన్ 01 (వుదయం ప్రతినిధి) ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున కోరుట్ల పట్టణంలో పలు వార్డులలో నీటి ఎద్దడి ఎక్కువగా ఉన్నందున 31 వ వార్డు కు చెందిన కౌన్సిలర్ ఏలుగురి శ్వేత కిరణ్ లు వార్డు ప్రజలకు మున్సిపల్ వాటర్ ట్యాంకర్ ద్వారా నీటిని సరఫరా చేయడంలో మున్సిపల్ సిబ్బందికి అన్ని విధాలుగా సహకరిస్తున్నారు ఈ సందర్భంగా కౌన్సిలర్ ఏలుగురి శ్వేత కిరణ్ దంపతులు మాట్లాడుతూ 31 వ వార్డులో ప్రజలు నీటి ఎద్దడి తో తీవ్ర ఇబ్బందులు పడుతున్నందున మున్సిపల్ అధికారులతో మాట్లాడి వార్డులోని ప్రతి ఇంటికి ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా చేయడం జరుగుతుందని ప్రజలకు ఏ సమస్య ఉన్నా తమ దృష్టికి తీసుకువస్తే సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తామన్నారు ప్రజా సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేయడానికి మేమున్నామన్నారు

# మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారుల అక్రమాలపై విచారణ జరిగే వరకు బదిలీలను ఆపండి...

### ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన బిజెపి నేతలు...



మెట్ పల్లి జూన్ 01 (వుదయం విలేకరి ) మెట్పల్లి మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ అధికారుల అవినీతి అక్రమాలపై తక్షణమే విచారణ జరిపే వరకు వారి బదిలీలను నిలిపివేయాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ఫిర్యాదు చేయడం జరిగిందని మెట్పల్లి మున్సిపాలిటీ అవినీతికి అక్రమాలకు అడ్డగా మారిందని అధికారుల అవినీతి అక్రమాలపై పూర్తి ఆధారాలతో సహా ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు ఫిర్యాదు చేసిన వారిలో బిజెపి మెట్పల్లి పట్టణ శాఖ అధ్యక్షుశ్రీబ దొనికెల నవీన్ మున్సిపల్ ఫోర్ లీడర్ ధర్మపురి స్వరూప వేణుగోపాల్ డిప్యూటీ ఫోర్ లీడర్ బొద్ల ఆనంద్ తదితరులు పాల్గొన్నారు

# గ్రీవెన్స్ డే సందర్భంగా పలు ఫిర్యాదులను పరిశీలించిన...

### జిల్లా సుపరేండెంట్ అఫ్ పోలీస్ అశోక్ కుమార్



జగిత్యాల జూన్ 01 (వుదయం ప్రతినిధి) ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డేలో భాగంగా తేది 1 6 2026 సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా సుపరేండెంట్ అఫ్ పోలీస్ అశోక్ కుమార్ పలు ఫిర్యాదులను పరిశీలించారు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 16 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు ప్రతి ఫిర్యాదుపై న్యాయపరంగా పారదర్శకంగా విచారణ జరిపి బాధితులకు త్వరితగతిన న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు చట్ట పరిధిలోకి వచ్చే సమస్యలను ఆలస్యం చేయకుండా పరిష్కరించాలని విచారణలో ఎటువంటి లోపం ఉండకూడదని సూచించారు ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులను స్వీకరించి క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించడం జరుగుతోందన్నారు

# అంగన్వాడీల అభివృద్ధికి కృషి

## మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క



అసిఫాబాద్ (వుదయం ప్రతినిధి) చిన్నారులను సంపూర్ణ నైపుణ్యాలతో తీర్చిదిద్దడంలో అంగన్వాడి కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. రెబ్బెన మండలం గోలేటి గ్రామంలోని అంగన్వాడి కేంద్రం-4లో సోమవారం నిర్వహించిన 'అమ్మ మాట -- అంగన్వాడి బాట' కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు జిల్లా కలెక్టర్ కె. హరిత, సబ్ కలెక్టర్ శ్వేత శుక్లా, గ్రంథాలయ చైర్మన్ అనిల్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ ప్రభుత్వ అంగన్వాడి కేంద్రాలను ప్రైవేట్ పాఠశాలలకు ఏమాత్రం తీసిపోకుండా ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేస్తున్నామని మంత్రి తెలిపారు. నిరుపేద కుటుంబాలు అధిక ఫీజులు చెల్లించి ప్రైవేట్ పాఠశాలలకు పంపించకుండా తమ పిల్లలను అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించాలని కోరారు.త్వరలో రాష్ట్రంలోని అన్ని అంగన్వాడి కేంద్రాలకు పక్కా భవనాలు నిర్మించనున్నట్లు ఆమె వెల్లడించారు. పిల్లలకు నాణ్యమైన పోషకాహారం అందించేందుకు 'అమ్మ ముద్ద' పేరుతో అల్పాహారం అందించే పైలట్ ప్రాజెక్టుకు ఆదిలాబాద్ జిల్లాను ఎంపిక చేసినట్లు తెలిపారు. అంగన్వాడి కేంద్రాల్లో ఉన్న ఖాళీలను త్వరలో భర్తీ చేయనున్నామని, సిబ్బంది సమస్యల పరిష్కారంతో పాటు వారి వేతనాల పెంపుపై కూడా ప్రభుత్వం సానుకూలంగా ఆలోచిస్తున్నట్లు మంత్రి సీతక్క పేర్కొన్నారు.ఈ సందర్భంగా చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించి, విద్యార్థులకు ఏకరూప దుస్తులు, ధ్రువీకరణ పత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, అంగన్వాడి సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ పథకంతో పేదల సొంతింటి కల సాకారం

## జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు చొరవతో గ్రామాభివృద్ధికి వేగం

## సర్పంచ్ గుర్రపు సుమిత్ర శ్రీనివాస్





నిజాంసాగర్, జూన్ 1 (వుదయం ప్రతినిధి): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదల సొంతింటి కల సాకారమవుతోందని మాగి గ్రామ సర్పంచ్ గుర్రపు సుమిత్ర శ్రీనివాస్ అన్నారు. నిజాంసాగర్ మండలంలోని మాగి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద నూతనంగా గృహాన్ని నిర్మించుకున్న నిరుపేద లబ్ధిదారురాలు చింతకింది అనిత గృహ ప్రవేశ కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సర్పంచ్ గుర్రపు సుమిత్ర శ్రీనివాస్ నూతన గృహంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం లబ్ధిదారురాలు కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసి, వారి ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల పథకం పేద కుటుంబాలకు వరంగా మారింది. ఎన్నో సంవత్సరాలుగా సొంతింటి కోసం ఎదురుచూస్తున్న నిరుపేదలకు ఈ పథకం ద్వారా భద్రమైన నివాసం కల్పించడం ఎంతో ఆనందంగా ఉంది. ఇలాంటి సంక్షేమ పథకాలు పేదల జీవితాల్లో వెలుగు నింపడంతో పాటు వారి ఆత్మగౌరవాన్ని పెంచుతున్నాయి అని అన్నారు. అలాగే జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు చొరవతో మాగి గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. గ్రామంలో సీసీ రోడ్లు, తాగునీటి సదుపాయాలు, డ్రైనేజీ వ్యవస్థ, విద్యుత్ మౌలిక వసతుల అభివృద్ధితో పాటు ప్రజలకు అవసరమైన పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు అవుతున్నాయని తెలిపారు. గ్రామాభివృద్ధే లక్ష్యంగా భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు కృషి చేస్తామని ఆమె స్పష్టం చేశారు. నూతనంగా ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకున్న లబ్ధిదారుల కుటుంబాలు ఆనందోత్సాహాల మధ్య కొత్త ఇంటిలో అడుగుపెట్టి సంతోషం వ్యక్తం చేశాయి. ప్రభుత్వం అందిస్తున్న సహాయంతో తమ జీవితాల్లో కొత్త వెలుగులు నిండాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మేంగారం కవిత పందరి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ప్రజా పండరి,ఎంపీడీవో శివకృష్ణ,ఎంపీఓ అనిత రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు సంకు లక్ష్మయ్య,నాయకులు గుర్రపు శ్రీనివాస్, బంగ్లా ప్రవీణ్ కుమార్, మేంగారం పండరి, గ్రామపంచాయతీ కార్యదర్శి భారతి, గ్రామ కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలో నెరవేరిన పేదల సొంతింటి కల

## మెల్లకుంట తండాలో రెండు ఇందిరమ్మ ఇండ్లకు గృహప్రవేశం



నాగిరెడ్డిపేట, వుదయం: నాగిరెడ్డిపేట మండలంలోని మెల్లకుంట తండాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకం కింద నిర్మించిన రెండు నూతన గృహాలకు సోమవారం ఘనంగా గృహప్రవేశ కార్యక్రమం నిర్వహించారు. లబ్ధిదారులు రామావత్ జిరి, రామావత్ నిర్మల తమ సొంతింటి కలను సాకారం చేసుకుని నూతన గృహాల్లోకి ప్రవేశించారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తమ సొంతింటి కల నెరవేరిందని, గతంలో ఎన్నో సంవత్సరాలు ఎదురుచూసినా అవకాశం రాలేదని పేర్కొన్నారు. పేద ప్రజలకు అండగా నిలుస్తూ గృహ నిర్మాణ అవకాశాలు కల్పిస్తున్న ఇందిరమ్మ పథకం తమ జీవితాల్లో కొత్త వెలుగులు నింపిందని ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా స్థానిక కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు రామావత్ వాసురం మాట్లాడుతూ లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, గృహ నిర్మాణ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పేద కుటుంబాలకు పక్కా గృహాలు అందించి వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు కొర్ర వర్జా నాయక్,ఉప సర్పంచ్ రామావత్ వాసురం, మాజీ సర్పంచ్ కొర్ర కేస్లీ-వాసురం, పంచాయతీ కార్యదర్శి ప్రవిత, వార్డు సభ్యులు అంగోత్ రామేష్, అంగోత్ అనిత, కొర్ర చాంగి, రామావత్ పీర్య, రెడ్యా, మాజీ వార్డు సభ్యులు అంగోత్ చిన్య, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు మరియు స్థానిక ప్రజలు పాల్గొని లబ్ధిదారులకు అభినందనలు తెలిపారు.

# ఆదివాసులందరికీ ఇందిరమ్మ ఇళ్ళు : ముఖ్య మంత్రి రేవంత రెడ్డి

## ఆసిఫాబాద్ జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల సామూహిక గృహప్రవేశాలు రెండో విడత ప్రారంభానికి శ్రీకారం.

## రూ. 112.14 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన ముఖ్యమంత్రి.







ఆసిఫాబాద్ ( వుదయం ప్రతినిధి ) : ఆదివాసీలందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సోమవారం కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో పర్యటించి కొటారి గ్రామంలో సామూహిక ఇందిరమ్మ ఇండ్లు గృహప్రవేశాలు కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులతో కలిసి భోజనం చేశారు. ఇందిరమ్మ కాలనీలో మంచి సౌకర్యం అంగన్వాడి కేంద్రం మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులు ఆదేశించారు ఆదివాసీలు ప్రతి ఒక్కరు తమ బిడ్డలను చదివించాలని చదువుతూనే భవిష్యత్తు ఉంటుందని అందుకు అనుగుణంగా ప్రతి ఒక్కరు విద్యావంతులు కావాలని సూచించారు. ఆదివాసి తండాలు గూడాలలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టి గుడిసెలు లేని గ్రామాలను చూడాలన్నదే తన ఆశయమని ఆదివాసీల సొంతింటి కల నెరవేర్చేందుకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు జీతభత్యాలు, పెన్షన్లు చెల్లించలేని ఆర్థిక పరిస్థితుల్లో ఉన్నప్పటికీని ఇందిరమ్మండ్ల లబ్దారులకు ఇంటి నిర్మాణాలు పూర్తిచేసిన వారికి తల తాకట్టుపెట్టిన అయిన బిల్లులు చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఆదివాసి గుడాల్లో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసేలా పార్టీల కచ్చితంగా సంబంధిత శాసనసభ్యులు, ఇంచార్జి మంత్రులు చొరవ తీసుకొని లబ్దాలను గుర్తించాలని కలెక్టర్లకు బాధ్యతలను అప్పగించాలని సూచించారు. ఆదివాసీల కోసం అదనంగా 30 వేల ఇండ్లను మంజూరు చేసేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. మొదటి విడతలో నియోజకవర్గానికి 3,500 చొప్పున తెలంగాణలోని ఇల్లు లేని పేదలకు నాలుగు లక్షల 50 వేల ఇల్లు మంజూరులో చేశామన్నారు. ఇప్పటికే లక్ష ఏందిరా మైండ్ల నిర్మాణాలు పూర్తిచేసి గృహప్రవేశం చేయడం జరిగిందని అన్నారు. సెప్టెంబర్ లో మరో లక్ష ఇందిరమ్మండ్ల గృహప్రవేశాలు చేస్తామన్నారు. రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ముఖ్యమంత్రి సహక చర మంత్రులు లతో కలిసి ప్రారంభించారు. 60 ఏళ్ల వెనుకబాటులో ఉన్న ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాను అభివృద్ధిలో ముందుకు తీసుకువెళ్లేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని అందుకు అనుగుణంగానే పథకాలను కూడా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుండి ప్రారంభించడం జరుగుతుందన్నారు. తుమ్మిరెడ్డి ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు నిర్మాణం కోసం మహారాష్ట్ర ముఖ్యమంత్రి పాడ్నవిసుకు లేఖలు రాసిన పరిగి స్పందించడం లేదని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి జోక్యం చేసుకొని ప్రాజెక్టు నిర్మాణానికి మహారాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి భూసేకరణ చేసేలా చర్యలు తీసుకోవాలని రైతుల సంక్షేమ కోసం తమ ప్రభుత్వం పోరాటానికి సిద్ధంగా ఉందన్నారు. ఆదిలాబాద్ కరీంనగర్ నిజాంబాద్ మెదక్ జిల్లాలకు తుమ్మిడేటి ప్రాణహిత ప్రాజెక్టు జలాలను అందించేందుకు మహారాష్ట్ర ప్రభుత్వంతో కేంద్రమద్ది కిషన్ రెడ్డి దూతగా వ్యవహరించాలని 1500 ఎకరాల భూసేకరణ ఒప్పించాలని అందుకు నష్టపరిహారం ఇచ్చేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని, మహారాష్ట్ర ముఖ్యమంత్రికి లేఖలు రాసినప్పటికిని ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. జూన్ 15 లోపు పూర్తిస్థాయిలో రైతుల నుండి ధాన్యం సేకరిస్తామని రాష్ట్రం సేకరించిన ధాన్యాన్ని కేంద్రం కొనుగోలు చేయాలని లేనియెడల బిజెపి కార్యాలయం ముందు ధాన్యాన్ని పోస్తామని హెచ్చరించారు . ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్థానిక శాసనసభ్యులు, ఇంచార్జి మంత్రి అధికారుల ద్వారా జాబితాలను తయారు చేసి ప్రభుత్వానికి అందించాలన్నారు. పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు నిధులు మంజూరు చేసేందుకు తమ సిద్ధంగా ఉన్నామన్నారు. అనంతరం 112 .14 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క ,వివేక్ వెంకటస్వామి ,ఎంపీ గడ్డం వంశీకృష్ణ ,వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు ,కోవలక్ష్మి ,ప్రేమ్ సాగర్ రావు ,వెడమ బొజ్జ పటేల్ ,ఎమ్మెల్సీ దండ విటల్, మాజీ మంత్రులు ఇంద్రకరణ్ రెడ్డి ,వేణుగోపాల చారి, మాజీ ఎమ్మెల్యేలు ఆత్రం సక్కు, రేఖ నాయక్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణ, ఆసిఫాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి రేఖ శ్యామ్ నాయక్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఇరుకుల మంగా ,జిల్లా కలెక్టర్ కె హరిత ,జిల్లా ఎస్పీ నికిత పంత్, వివిధ శాఖల అధికారులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీ రాజేష్ చంద్రతో ఎస్సీ, ఎస్టీ జర్నలిస్టుల సమావేశం



కామారెడ్డి, వుదయం : తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ కామారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా పోలీసు సూపరింటెండెంట్ (ఎస్పీ) రాజేష్ చంద్రను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఇటీవల ఎన్నికైన జిల్లా కమిటీ నూతన పదాధికారులను ఈ సందర్భంగా ఎస్పీకి పరిచయం చేశారు. అనంతరం జిల్లా ప్రజాసంబంధాల అధికారి (డీపీఆర్వో) తిరుమల ను కూడా కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీ రాజేష్ చంద్ర మాట్లాడుతూ, జర్నలిస్టులు ప్రజలకు మరియు ప్రభుత్వానికి మధ్య వారధిగా వ్యవహరిస్తూ సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. పాత్రికేయులు వృత్తి నిబద్ధతతో, బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ వాస్తవ సమాచారాన్ని ప్రజలకు చేరవేయాలని సూచించారు. అసోసియేషన్ జిల్లా కమిటీ సభ్యులు ఎస్పీకి కృతజ్ఞతలు తెలియజేస్తూ, జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి పోలీసు శాఖ సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు యాదయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు కొర్ర శ్రీను నాయక్, కార్యదర్శులు, మండల ప్రతినిధులు, జర్నలిస్టులు పాల్గొన్నారు.




# కవ్వాల్ ఏఈఓ అక్రమ్‌కు ఘన వీడ్కోలు

## దేవునిగూడ రైతువేదికలో ఘన సన్మానం



జన్నారం, జూన్ 1(వుదయం విలేకరి) గత తొమ్మిది సంవత్సరాలుగా కవ్వాల్ క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈఓ)గా రైతులకు విశేష సేవలు అందించి, బదిలీపై సింగరాయిపేట్‌కు వెళ్తున్న సయ్యద్ అక్రమ్‌ను సోమవారం రోజున స్థానిక దేవునిగూడ రైతువేదికలో ఘనంగా సన్మానించారు. రెడ్డి సంక్షేమ సంఘం, బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈ వీడ్కోలు, సన్మాన కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది.

తొమ్మిదేళ్ల సేవలు మరువలేనివి

ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన ఇరు సంఘాల నాయకులు,స్థానిక రైతులు మాట్లాడుతూ.. సయ్యద్ అక్రమ్ గత తొమ్మిదేళ్లుగా కవ్వాల్ క్లస్టర్ పరిధిలో నిరంతరం అందుబాటులో ఉంటూ రైతు పక్షపాతిగా పనిచేశారని కొనియాడారు.ప్రభుత్వ పథకాలను రైతులకు చేరవేయడంలో, పంటల సాగులో అధునాతన పద్ధతులపై అవగాహన కల్పించడంలో ఆయన కీలక పాత్ర పోషించారని గుర్తుచేసుకున్నారు.ఏ అర్ధరాత్రి ఫోన్ చేసినా స్పందించి, పొలాల వద్దకు వచ్చి రైతులకు సలహాలు ఇచ్చిన మంచి అధికారిని కోల్పోవడం ఇక్కడి రైతులకు తీరని లోటని భావోద్వేగానికి లోనయ్యారు.

శాలువాతో ఘన సన్మానం

అనంతరం రెడ్డి సంక్షేమ సంఘం, బీసీ సంక్షేమ సంఘం ప్రతినిధులు, రైతులు కలిసి సయ్యద్ అక్రమ్‌ను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించి, జ్ఞాపికను బహూకరించారు. ఆయన చేసిన సేవలకు కృతజ్ఞతలు తెలుపుతూ, కొత్తగా వెళ్తున్న సింగరాయిపేట్ క్లస్టర్‌లో కూడా మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

రైతుల ప్రేమాభిమానాలు ఎప్పటికీ మరువలేను: ఏఈఓ అక్రమ్

"కవ్వాల్ క్లస్టర్‌లో గడిపిన తొమ్మిదేళ్ల కాలం నా ఉద్యోగ జీవితంలో ఎంతో సంతృప్తిని ఇచ్చింది. ఇక్కడి రైతులు నన్ను తమ కుటుంబ సభ్యుడిగా చూసుకున్నారు. ప్రతి ఒక్కరి సహకారంతోనే నా బాధ్యతలను విజయవంతంగా నిర్వహించగలిగాను. నాపై చూపిన ఈ ప్రేమాభిమానాలకు, రెడ్డి, బీసీ సంక్షేమ సంఘాల ఆధ్వర్యంలో చేసిన ఈ సన్మానానికి ఎప్పటికీ రుణపడి ఉంటాను" అని ఏఈఓ సయ్యద్ అక్రమ్ కృతజ్ఞతాపూర్వకంగా మాట్లాడారు.ఈ కార్యక్రమంలో రెడ్డి సంక్షేమ సంఘం ప్రతినిధులు, బీసీ సంక్షేమ సంఘం నాయకులు, గ్రామ పెద్దలు, కవ్వాల్ క్లస్టర్ పరిధిలోని వివిధ గ్రామాల రైతు సమన్వయ సమితి సభ్యులు మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొని సయ్యద్ అక్రమ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

# ఆందోల్-జోగిపేటలో మంత్రి దామోదర్ రాజనర్సింహ పర్యటన



సంగారెడ్డి వుదయం : రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆందోల్--జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో పర్యటించి పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. ఆందోల్‌లో అంగన్వాడి కేంద్రం నిర్మాణ పనులను పరిశీలించిన మంత్రి, జోగిపేటలో షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాలుర వసతి గృహంతో పాటు గిరిజన సంక్షేమ బాలుర వసతి గృహాన్ని సందర్శించారు. వసతి గృహాల్లో విద్యార్థులతో నేరుగా మాట్లాడి అందుబాటులో ఉన్న సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు. అలాగే షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాలుర వసతి గృహం (బి)ను క్షేత్రస్థాయిలో పరిశీలించి, విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని అధికారులకు సూచించారు. తదనంతరం జోగిపేట చెరువును పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసే లక్ష్యంతో ట్యాంక్‌బండ్ ప్రాంతాన్ని పరిశీలించారు. పర్యాటకాభివృద్ధికి అవసరమైన చర్యలపై అధికారులతో చర్చించారు. జోగిపేట పర్యటనలో భాగంగా అజ్జుమర్రి వద్ద నిర్మాణంలో ఉన్న వంతెన పనులను కూడా మంత్రి పరిశీలించారు. బ్రిడ్జి నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రతిక్ జైన్, మున్సిపల్ చైర్మన్ కృష్ణారెడ్డి, జిల్లా సంక్షేమ శాఖ అధికారి జగదీష్, వైస్ చైర్మన్ చిట్టిబాబు, కౌన్సిలర్లు, వివిధ శాఖల అధికారులు మరియు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# పండగ వాతావరణంలో ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవాలు

**మన్ సాన్ పల్లిలో ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించిన మంత్రి దామోదర రాజనర్సింహ**

**పేదల సొంతింటి కల సాకారం చేస్తున్న ఇందిరమ్మ ఇళ్లు**

**లబ్ధిదారులతో గృహప్రవేశాలు చేయించిన ప్రజాప్రతినిధులు అధికారులు**



సంగారెడ్డి, జూన్ 01. వుదయం జిల్లా ప్రతి నిది. : : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ఎంతో కీలకమైన గృహప్రవేశాల మహోత్సవం జిల్లాలో సోమవారం పండుగ వాతావరణంలో ఘనంగా జరిగాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనిఫాబాద్లో ఇందిరమ్మ ఇళ్లకు ప్రారంభోత్సవాలు చేసిన నేపథ్యంలో జిల్లాలోని అన్ని అసెంబ్లీ నియోజక వర్గాల పరిధిలోను ఇందిరమ్మ పథకం కింద నిర్మాణాలు పూర్తి చేసుకున్న లబ్ధిదారుల ఇండ్లను ప్రజా ప్రతినిధులు, అధికారులు ప్రారంభోత్సవాలు చేసారు. స్థానిక ప్రజాప్రతినిధులు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, మండల స్థాయి అధికారులు పాల్గొని లబ్ధిదారులతో గృహప్రవేశాలను చేయించారు.

ఆందోల్ మండలం మన్సాన్ పల్లిలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించి లబ్ధిదారులచే గృహప్రవేశాలు చేయించారు. నీరుడి జ్యోతి, గొల్ల లావణ్య, వంగ సుజాత లబ్ధిదారుల ఇండ్లను మంత్రి ప్రారంభించి గృహప్రవేశాలు చేయించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పేదలకు సొంతింటి కలను సాకారం చేయడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. దశాబ్దాలుగా గూడు కోసం ఎదురుచూస్తున్న పేద కుటుంబాలకు గౌరవప్రదమైన జీవనం అందించేందుకు ముఖ్యమంత్రి నాయకత్వంలో ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తోందన్నారు. ఇల్లు అనేది కేవలం నాలుగు గోడలు మాత్రమే కాదని, కుటుంబానికి భద్రత, ఆత్మవిశ్వాసం, సామాజిక గౌరవాన్ని కల్పించే ఆస్తి అని పేర్కొన్నారు.

రాష్ట్రంలోని ప్రతి అర్హత గల కుటుంబానికి సొంత ఇంటి కలను నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి అన్నారు.

ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ, సొంత ఇంటి కల నిజం కావడం జీవితంలో మరచిపోలేని ఆనందమని పేర్కొన్నారు. ప్రభుత్వం తమ కుటుంబాలకు శాశ్వత భద్రతను కల్పించిందని, సమాజంలో ఆత్మగౌరవంతో జీవించే అవకాశం కల్పించిందని ఆనందం వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇళ్లు అందించిన రాష్ట్ర ముఖ్యమంత్రికి, జిల్లా మంత్రికి మరియు ప్రభుత్వానికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్ పాండు, స్థానిక ప్రజాప్రతినిధులు, నియోజకవర్గ ప్రత్యేక అధికారి, తహసీల్దార్, ఎంపీడీవో తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షలు, డిమాండ్ల సాధనకై పోరాటం

**తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పిడమర్తి రవి**



తాండూర్ వుదయం జూన్ 1 : తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షలు, డిమాండ్ల సాధనకై తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల ఉపాధ్యక్షులు ఒంగోని బాయ్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం తాండూరు మార్కెట్ కమిటీ సమావేశ మందిరంలో ఉద్యమకారుల సమావేశం ఏర్పాటుచేసిన ఉద్యమకారుల రాష్ట్ర ఉపాధ్యక్షులు ఒంగోని బాయి శ్రీనివాస్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు పిడమర్తి రవి పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నియమించిన తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ ఛైర్మన్ డా. కె. కేశవరావు ఉద్యమకారుల సమాచార సేకరణ విధి, విధానాలపై చర్చించారుఅఖిలపక్ష సమావేశం: ఉద్యమకారుల గుర్తింపు కోసం జూన్ 4వ తేదీన ప్రభుత్వం అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసింది? ఇందులో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధుల నుంచి సలహాలు, సూచనలు స్వీకరిస్తారూ అని పేర్కొన్నారు అందులో భాగంగా రాష్ట్రంలోని వివిధ జిల్లాలలో ఉద్యమకారుల సమావేశం ఏర్పాటు చేసి వారి డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చలని డిమాండ్ చేశారు ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులకు 250 గజాల ప్రభుత్వ భూమి 5000 పెన్షన్ రాష్ట్రంలో ఎక్కడ వెళ్లిన రవాణా సౌకర్యం ఉచితంగా కల్పించాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఉద్యమ నాయకులు సభ్యులు రహీం చందు నాయక్, సంజు హేమంత్ భద్రేశ్వర్ కృష్ణ ముదిరాజ్ వీరమని, ప్రకాష్, తాండూర్ డివిజన్ ఉద్యమకారులు పాల్గొన్నారు

# పేదల ముఖాలలో చిరునవ్వులు ఇంద్రమ్మ ఇల్లు ప్రారంభోత్సవం.







ఊర్కొండ న్యూస్ 1వుదయం ప్రతినిధి : నాగర్ కర్నూల్ జిల్లా ఊర్కొండ మండలం పలు గ్రామంలో అర్హులైన లబ్ధిదారులను మంజూరైన ఇంద్రమ్మ ఇండ్లను ఘనంగా ప్రారంభించారు. లబ్ధిదారుల గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో. కాంగ్రెస్ వర్కింగ్ పార్టీ ప్రెసిడెంట్ ధ్యాప నిఖిల్ రెడ్డి . కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అయూబ్ పాషా . మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు రమేష్ నాయక్ .గ్రామ సర్పంచ్లు . ఉప సర్పంచ్లు . ఇందిరమ్మ కమిటీ సభ్యులు. గ్రామ వార్డ్ మెంబర్స్ మండల అధికారి ఎంపీడీవో గ్రామ పంచాయతీ సెక్రెటరీ . గ్రామ ప్రజలు. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు. మండల నాయకులు. గ్రామ నాయకులు. మండల యూత్ కాంగ్రెస్ నాయకులు. వివిధ గ్రామాల మాజీ సర్పంచులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా పేదల సొంతింటి కల సాకారమవుతోందని, అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల ఫలాలు అందేలా ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. పేదల అభ్యున్నతి, గ్రామీణాభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు.

# ఉద్యమకారులను సన్మానించిన కంజీరాల విజయలక్ష్మి ఫౌండేషన్ చైర్మన్ విజయలక్ష్మి



తాండూర్ వుదయం జూన్ 1 –తెలంగాణ రాష్ట్రం ఏర్పాట్లు తెలంగాణ ఉద్యమకారులు ఎంతో కీలక పాత్ర పోషించారని తెలంగాణ కోసం యువత ప్రాణాలు ప్రాణాలను లెక్కచేయకుండా ఉద్యమం చేయడంతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని అలాంటివారికి ప్రభుత్వాలు గుర్తించడంలో విఫలమయ్యాయని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తిస్తుందని ఆశ భావం వ్యక్తం చేసిన కంజిరాల విజయలక్ష్మి ఫౌండేషన్ సోషల్ సర్వీస్ అధ్యక్షులు విజయలక్ష్మి అన్నారు సోమవారం తాండూరు పట్టణంలోని మార్కెట్ కమిటీ సమావేశ మందిరంలో ఉద్యమకారుల సమావేశానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు ఉద్యమకారులకు శాలువలతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలింతలకు కిశోర బాలికలకు మా ఫౌండేషన్ ద్వారా మా సహాయక సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తామని అన్నారు నిరుపేద విద్యార్థులకు తల్లిదండ్రులు లేని వారికి మా యొక్క సహాయక సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో సుదర్శన్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సంజయ్య గౌడ్, ఫిరోజ్ ఖాన్, ప్రకాష్ గౌడ్, వెంకటేష్, గౌస్, మూవీస్ , ముజీబ్ నరేందర్ కేశవులు పాల్గొన్నారు

# ప్రధాన రహదారిపై నేలకొరిగిన భారీ వృక్షాలు



చర్ల జూన్ 01 (వుదయం ప్రతినిధి): చర్ల మండల పరిధిలోని ఆదివారం రాత్రి ఈదురు గాలులతో కూడిన వర్షానికి చర్ల మండల పరిధిలోని సత్యనారాయణపురం, గుంపెన గూడెం, రాళ్ళగూడెం గ్రామంలోని ప్రధాన రహదారిపై నేలకొరిగిన భారీ వృక్షాలు రాత్రి సమయం కావడంతో ప్రయాణికులు పెను ప్రమాదం తప్పి ఊపిరి పీల్చుకున్నారు. ప్రధాన రహదారిపై చెట్టు పడడంతో కొంతసమయం ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడినట్లు తెలియజేశారు. సత్యనారాయణపురం, కేశవాపురం పంచాయతీల సర్పంచుల సహాకారం తో సిబ్బంది కోతమిషన్ ఉపయోగించి రోడ్డుపై ఉన్న చెట్టును తొలగించడం ద్వారా ట్రాఫిక్ ఎటువంటి ఇబ్బందులు లేకుండా వాహనాలు వెళ్లడం జరిగింది. భారీ వృక్షాలు నేలకొరగడంతో కరెంట్ వైర్లు తెగిపోవడం వల్ల కరెంట్ సరఫరా లో అంతరాయం ఏర్పడింది. గాలి దుమారం తగ్గడంతో విద్యుత్ సిబ్బంది సరఫరాను కొద్ది సమయం తరువాత పునరుద్ధరణ చెయ్యడం జరిగింది.

# ఆర్టీసీ ఉద్యోగుల ప్రభుత్వ విలీనానికి అపాయింటెడ్ డేట్ ప్రకటించాలి

**ఇందిరా పార్క్‌లో తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ మహా ధర్నా**



ముషీరాబాద్,జూన్1(వుదయం) : టీజీఎస్ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేస్తామని ఇచ్చిన హామీని వెంటనే అమలు చేసి అపాయింటెడ్ డేట్ ప్రకటించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద భారీ ధర్నా కార్యక్రమం నిర్వహించారు.

రాష్ట్రంలోని వివిధ డిపోల నుంచి పెద్ద సంఖ్యలో ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికులు ఈ మహా ధర్నాలో పాల్గొని ప్రభుత్వానికి తమ డిమాండ్లను వినిపించారు. విలీన ప్రక్రియలో జాప్యాన్ని నిరసిస్తూ నినాదాలతో ధర్నా ప్రాంగణాన్ని మార్మోగించారు.

ఈ సందర్భంగా తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్ మాట్లాడుతూ, ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేస్తామని ప్రభుత్వం ప్రకటించినప్పటికీ ఇప్పటి వరకు అపాయింటెడ్ డేట్ ప్రకటించకపోవడం బాధాకరమని అన్నారు.

ఇటీవల రవాణా శాఖ మంత్రి చేసిన వ్యాఖ్యలను ప్రస్తావించిన ఆయన, ముందుగా యూనియన్ ఎన్నికలు నిర్వహించి ఎన్నికల్లో గెలిచిన యూనియన్‌ను కమిటీలో చేర్చిన తర్వాతే విలీన ప్రక్రియపై చర్చిస్తామని చెప్పడం సమంజసం కాదని విమర్శించారు. ఆర్టీసీ ఉద్యోగుల ప్రభుత్వ విలీనం అనేది యూనియన్ ఎన్నికలతో ముడిపెట్టే అంశం కాదని, వేలాది మంది ఉద్యోగులు, వారి కుటుంబాల భవిష్యత్తుకు సంబంధించిన కీలక అంశమని స్పష్టం చేశారు.

దశాబ్దాలుగా ఆర్టీసీ కార్మికులు ఎదురుచూస్తున్న చిరకాల ఆకాంక్ష ప్రభుత్వంలో విలీనం కావడమేనని పేర్కొన్న ఆయన, ప్రభుత్వం ఇచ్చిన హామీని వెంటనే అమలు చేసి అపాయింటెడ్ డేట్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల ఆకాంక్షలను గౌరవిస్తూ విలీన ప్రక్రియను మరింత ఆలస్యం చేయవద్దని కోరారు.

ప్రభుత్వం తక్షణమే స్పష్టమైన నిర్ణయం తీసుకుని ఆర్టీసీ ఉద్యోగుల ప్రభుత్వ విలీనానికి మార్గం సుగమం చేయాలని, లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

ఈ మహా ధర్నాలో కార్మిక సంఘాల నాయకులు, ఆర్టీసీ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తమ నిరసనను వ్యక్తం చేశారు.

# చలో నకిరేకల్: పెట్రోల్, డీజిల్‌పై అధిక వ్యాట్ తగ్గించాలి

**ప్రజలపై పన్నుల భారం మోపడం మానుకోవాలి: ఆప్ తెలంగాణ కన్వీనర్ హేమా సుదర్శన్ జిల్లోజు జూన్ 3న ఎడ్లబండ్ల ర్యాలీకి పిలుపు**



ముషీరాబాద్,జూన్ 1( వుదయం) : తెలంగాణలో పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఇంధనంపై రాష్ట్ర ప్రభుత్వం విధిస్తున్న అధిక వ్యాట్ (వాలు)ను వెంటనే తగ్గించాలని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆూప్రా) తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ హేమా సుదర్శన్ జిల్లోజు డిమాండ్ చేశారు. ప్రజలపై పన్నుల భారం మోపుతూ ప్రభుత్వం ఆదాయ వనరులను పెంచుకోవడమే లక్ష్యంగా పనిచేస్తోందని ఆయన విమర్శించారు.

ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలతో సామాన్య ప్రజలు ఆర్థికంగా కుదేలవుతున్నారని, దీనికి తోడు పెట్రోల్, డీజిల్ ధరలు భారంగా మారి రైతులు, కార్మికులు, ఆటో డ్రైవర్లు, చిన్న వ్యాపారులు, మధ్యతరగతి కుటుంబాల జీవనాన్ని సంక్షోభంలోకి నెట్టాయని ఆవేదన వ్యక్తం చేశారు.

దేశంలోని పలు రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణలోనే పెట్రోల్, డీజిల్‌పై అత్యధిక వ్యాట్ విధిస్తున్నారని పేర్కొన్న ఆయన, ప్రస్తుతం పెట్రోల్‌పై సుమారు 35.2 శాతం, డీజిల్‌పై 27 శాతం వ్యాట్ వసూలు చేస్తున్నారని తెలిపారు. ఈ అధిక పన్నుల కారణంగానే రాష్ట్ర ప్రజలు అదనపు ఆర్థిక భారాన్ని భరించాల్సి వస్తోందన్నారు.

రవాణా ఖర్చుల పెరుగుదలతో నిత్యావసరాల ధరలకు రెక్కలు

ఇంధన ధరల పెరుగుదల ప్రభావం కేవలం వాహనదారులకే పరిమితం కాదని, రవాణా ఖర్చులు పెరగడంతో కూరగాయలు, పాలు, ధాన్యాలు, కిరాణా సరుకులు సహా అన్ని నిత్యావసర వస్తువుల ధరలు అమాంతం పెరుగుతున్నాయని హేమా సుదర్శన్ పేర్కొన్నారు. దీంతో సాధారణ కుటుంబాల నెలవారీ ఖర్చులు గణనీయంగా పెరిగి ప్రజల జీవనం భారంగా మారిందన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు

ప్రజలకు ఉపశమనం కల్పించాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం ధరల నియంత్రణపై దృష్టి పెట్టకుండా పన్నుల రూపంలో ఆదాయం సమీకరించడానికే ప్రాధాన్యత ఇస్తోందని ఆయన ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను విస్మరించి ప్రజలపై అదనపు భారం మోపడం బాధ్యతారాహిత్యమని విమర్శించారు.

జూన్ 3న 'చలో నకిరేకల్'

పెట్రోల్, డీజిల్‌పై విధిస్తున్న అధిక వ్యాట్‌ను తగ్గించాలనే డిమాండ్‌తో జూన్ 3న నకిరేకల్‌లో భారీ ఎడ్లబండ్ల ర్యాలీ నిర్వహించనున్నట్లు ప్రకటించారు. నకిరేకల్ ప్రధాన రహదారిపై జరిగే ఈ నిరసన కార్యక్రమంలో ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర నాయకులు, కార్యకర్తలు, రైతులు, కార్మికులు, యువత, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొంటారని తెలిపారు.

ప్రభుత్వానికి ఆప్ హెచ్చరిక

ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని తెలంగాణ ప్రభుత్వం వెంటనే స్పందించి పెట్రోల్, డీజిల్‌పై విధిస్తున్న వ్యాట్‌ను తగ్గించాలని ఆమ్ ఆద్మీ పార్టీ డిమాండ్ చేస్తోందని హేమా సుదర్శన్ స్పష్టం చేశారు. ప్రభుత్వం స్పందించని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళనలు, నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

"ప్రజలపై పన్నుల భారం మోపడం కాదు... వారి జీవన ప్రమాణాలు మెరుగుపడేలా చర్యలు తీసుకోవడం ప్రభుత్వ బాధ్యత" అని హేమా సుదర్శన్ జిల్లోజు పేర్కొన్నారు



# కార్యాలయాలు చుట్టూ తిరిగిన పరిష్కారం కరువు

**ప్రొసీడింగ్స్ అమలు చేయాలని బాధితురాలు ఆవేదన - పట్టా మార్పిడి కోసం కమటం ఎల్లవ్వ పడిగాపులు**

దౌల్తాబాద్ జూన్ 01(వుదయం) : భూమి కొనుగోలు చేసి సాగు చేస్తు కబ్జాలో ఉన్నప్పటికీ పట్టా మార్పిడి కోసం సంవత్సరాల తరబడి కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న ప్రొసీడింగ్ ఇవ్వడంలేదని దళిత మహిళా రైతు ఆవేదన చెందుతుంది. దౌల్తాబాద్ మండలం సూరంపల్లి గ్రామానికి చెందిన కమటం ఎల్లవ్వ తన పట్టా భూమికి సంబంధించిన 2017 నాటి ప్రొసీడింగ్స్‌ను అమలు చేయాలని అధికారులను వేడుకుంటున్నా న్యాయం జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. లింగరాజుపల్లి శివారులోని సర్వే నంబర్లు 107/ఆ/2, 103/ఖ/2లలో మొత్తం 2 ఎకరాల 13 గుంటల భూమికి సంబంధించి డి.ఆర్. భూక్‌లో క్రమసంఖ్య 2405/2017 కింద ప్రొసీడింగ్స్ ఉన్నప్పటికీ అవి ఇప్పటి వరకు అమలు కాలేదని తెలిపారు. ఈ విషయమై స్థానిక తహసీల్దార్ కార్యాలయంతో పాటు సిద్దిపేట ఆర్డీవో కార్యాలయం, జిల్లా కలెక్టర్ కార్యాలయాల చుట్టూ ఎన్నోసార్లు తిరిగినా సమస్యకు పరిష్కారం లభించలేదని ఆమె వాపోయారు. కార్యాలయాల వద్ద తిరిగి తిరిగి విసుగెత్తిపోయినా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. భూమి సమస్య పరిష్కారం కాకపోవడంతో తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నానని, తన ఆరోగ్య పరిస్థితి కూడా దెబ్బతింటోందని తెలిపారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి 2017లో జారీ చేసిన ప్రొసీడింగ్స్‌ను అమలు చేసి తనకు న్యాయం చేయాలని కోరారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్, ఆర్డీవో, తహసీల్దార్‌లకు మరోసారి వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు. దళిత పేద మహిళగా ఎన్నేళ్లుగా కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న తన సమస్యను మానవతా దృక్పథంతో పరిశీలించి తక్షణమే పరిష్కరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.









# జె.పోతారంలో ఘనంగా శ్రీ బీరప్ప - కామరతి దేవతల కల్యాణ మహోత్సవం

## - భారీగా తరలివచ్చిన భక్తులు - రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ప్రత్యేక పూజలు



అక్కన్నపేట, 01 జూన్ 2026 : వుదయం : సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం జె.పోతారం గ్రామంలో శ్రీ బీరప్ప – కామరతి కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. కురుమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఆధ్యాత్మిక వేడుకలను తిలకించడానికి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కొమురవెల్లి ఆలయ ధర్మకర్త రాగుల మల్లేశం, పోసాన్‌పల్లి గ్రామ కురుమ సంఘం అధ్యక్షుడు పుల్ల రాయుడు, మద్దూరు గ్రామ కురుమ సంఘం కుల పెద్ద ఇరుమల పరుశరాంలు హాజరై, స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కురుమల ఆరాధ్య దైవమైన శ్రీ బీరప్ప, కామరతి దేవేరుల అనుగ్రహంతో రాష్ట్రంలో వర్షాలు సమృద్ధిగా కురవాలని, పంటలు బాగా పండాలని కోరుకున్నట్లు తెలిపారు. ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆ దేవుణ్ణి ప్రార్థించినట్లు పేర్కొన్నారు. గ్రామీణ సంస్కృతిని, భక్తిభావాన్ని చాటిచెప్పే ఇలాంటి ఉత్సవాలు సమాజంలో అందరినీ ఏకం చేస్తాయన్నారు. ఈ కల్యాణ మహోత్సవంలో కురుమ సంఘం నాయకులు, గ్రామ ప్రముఖులు జెడ భిక్షపతి, జెడ రాకేష్, జెడ సురేష్, జెడ పరుషరాములు, గజ్జెలి శేఖర్, బండి కుమార్ లతో పాటు జె.పోతారం గ్రామ కురుమ సంఘం సభ్యులు, యువకులు, మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఉత్సవ కమిటీ సభ్యులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు.

# జగదేవపూర్ మండల పరిషత్ కార్యాలయం ఎదుట సిఐటియు ధర్నా



సిద్ధిపేట/జగదేవపూర్, జూన్ 1 (వుదయం ప్రతినిధి) : గ్రామ పంచాయతీ సిబ్బందికి ప్రతి నెల ఒకటో తేదీనే వేతనాలు చెల్లిస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని గ్రామపంచాయతీ ఉద్యోగులు, కార్మికుల సంఘం (సిఐటియు) జిల్లా అధ్యక్షులు అమ్ముల బాల్ నర్సయ్య డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం జగదేవపూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రణాళికలో ప్రకటించినట్లుగా పంచాయతీ సిబ్బందిని శాశ్వత ప్రాతిపదికన గుర్తించి, కనీస వేతనం రూ.26,000 చెల్లించాలన్నారు. వేతనాలను నేరుగా కార్మికుల ఖాతాల్లోనే జమ చేయాలన్నారు. ఉత్తర్వు సంఖ్య 51ని సవరించి బహుళార్ధసాధక (మల్టీపర్పస్) విధానాన్ని రద్దు చేయాలని, ప్రమాదవశాత్తు మరణించిన సిబ్బంది కుటుంబానికి రూ.20 లక్షల నష్టపరిహారం, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికులందరికీ గుర్తింపు కార్డులు, పారిశుధ్య సామాగ్రి, భవిష్య నిధి (పీఎఫ్), భీమా సౌకర్యం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బర్మ కొమురయ్య, మండల కార్మికులు యాదయ్య, నర్సింలు, అనిల్, తిరుపతి, చంద్రయ్య, మల్లయ్య, కిష్టవ్వ, లింగవ్వ, నాగమణి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతుల ప్రదానం



చండూరు, జూన్ 01 (వుదయం): చండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో కింగ్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో స్వర్గీయ తోకల లక్ష్మయ్య జ్ఞాపకార్థం నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. టోర్నమెంట్ ఫైనల్ పోటీల్లో విజేతలుగా నిలిచిన జట్లకు నగదు బహుమతులు, ట్రోఫీలను అందజేశారు. ఈ సందర్భంగా చండూరు మండల మాజీ ఎంపీపీ తోకల వెంకన్న ముదిరాజు మాట్లాడుతూ యువత క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలని, క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి క్రీడా పోటీలు యువతలో ప్రతిభను వెలికితీసేందుకు దోహదపడతాయని అన్నారు. అనంతరం విజేతలు, రన్నరప్ జట్లను అభినందించి బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో బొబ్బల రాంరెడ్డి, భూతరాజు వెంకన్న, కింగ్ స్టార్ యూత్ అధ్యక్షుడు తుమ్మడగొని మలేష్, భూతరాజు శంకర్, భూతరాజు సామేష్, నిర్వాహకులు పేర్ల గణేష్, దోమల స్వామి తదితరులు పాల్గొన్నారు.

# గాజులపల్లిలో పంచాయతీ కార్యదర్శులకు ఘన సన్మానం



దౌల్తాబాద్, జూన్ 1 (వుదయం): దౌల్తాబాద్ మండల పరిధిలోని గాజులపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహించిన వంశకేతన్ సాధారణ బదిలీపై అప్పాయిపల్లి గ్రామ పంచాయతీకి వెళ్లిన సందర్భంగా గ్రామ పంచాయతీ పాలకవర్గం, గ్రామస్తులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధికి వంశకేతన్ అందించిన సేవలను సర్పంచ్ పంజా స్వామి, గ్రామ పెద్దలు కొనియాడారు. గ్రామంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు అందించిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. అదే విధంగా గాజులపల్లి గ్రామ పంచాయతీకి కొత్తగా బదిలీపై వచ్చిన కార్యదర్శి నర్రా నర్సింలును పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులు శాలువాతో సత్కరించి స్వాగతం పలికారు. గ్రామాభివృద్ధికి ప్రజాప్రతినిధులు, గ్రామస్థుల సహకారంతో కృషి చేస్తానని నర్రా నర్సింలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పంజా స్వామి, వార్డు సభ్యులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి: కలెక్టర్ కె. హైమావతి

## బాధితుల నమ్మకాన్ని నిలబెట్టేలా అధికారులు పనిచేయాలి

## సిద్దిపేట ప్రజావాణిలో 126 వినతుల స్వీకరణ



సిద్దిపేట, జూన్ 1 (వుదయం బ్యూరో) : ప్రజావాణి కార్యక్రమానికి వచ్చే అర్జీదారుల సమస్యలను సత్వరంగా పరిష్కరించేందుకు సంబంధిత శాఖల అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆదేశించారు. సోమవారం సిద్దిపేట సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్) లోని సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్‌తో కలిసి కలెక్టర్ హైమావతి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకుంటూ వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తమ సమస్యలు ఖచ్చితంగా పరిష్కారమవుతాయనే నమ్మకం, ఆశతోనే ప్రజలు సుదూర ప్రాంతాల నుండి ప్రజావాణి కార్యక్రమానికి వస్తుంటారు. వారి నమ్మకాన్ని అధికారులు నిలబెట్టాలి. అర్జీదారులు అందజేసిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి, అర్హతలను బట్టి వెంటనే పరిష్కరించే దిశగా అధికారులు చిత్తశుద్ధితో కృషి చేయాలి అన్నారు. ఈ సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా పరిష్కారం కోసం ప్రజల నుండి మొత్తం 126 దరఖాస్తులు వచ్చినట్లు కలెక్టర్ వెల్లడించారు. ఆయా శాఖల వారీగా ఈ దరఖాస్తులను విభజించి, గడువులోగా పరిష్కరించాలని అధికారులకు అప్పగించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి (డిఆర్ఓ) నాగ రాజమ్మ, ఎస్డీసీలు వరలక్ష్మి, సుదర్శన్ రెడ్డి, వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవం

## ఎస్సీ, ఎస్టీ వర్గాల ఇళ్లకు కొత్త విద్యుత్ కనెక్షన్లు జుగా స్కీమ్ క్రింద ఉచితం

## కిలోమీటరు లోపు కొత్త విద్యుత్ కనెక్షన్ దూరం ఆధారిత ఛార్జీల రద్దు





దమ్మపేట జూన్ 01 (వుదయం ప్రతినిధి ): తెలంగాణ ప్రభుత్వం జూన్ 1వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమం ప్రారంభం చేస్తున్న తరుణంలో ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశాలను సోమవారం సాయంత్రం సర్పంచ్ అధ్వర్యంలో దమ్మపేట మండల కేంద్రంలో చేశారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు దమ్మపేట సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కక్కిరాల రమేష్, పట్టణ అధ్యక్షుడు చిన్నశెట్టి చిట్టిబాబు లకు మిఠాయిలు తినిపించి, శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ నాయకులు చిన్నశెట్టి యుగంధర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో సొంతిల్లు లేని పేదలు, భూమి లేని నిరుపేదలు మరియు నిరాశ్రయులైన కుటుంబాలకు శాశ్వత గృహాలను నిర్మించుకునే అందుకు దశలవారీగా పూర్తి సబ్సిడీతో రూ. 5 లక్షలు ఆర్థిక సహాయం అందించి నిరు పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్నందుకు తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ మరియు గృహనిర్మాణ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి కి, అశ్వారావుపేట శాసనసభ్యులు ఎమ్మెల్యే జారె ఆదినారాయణ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. తదనంతరం మల్లారం గ్రామ శివారులో కొన్నేళ్లుగా కరెంట్ లేకుండా నివాసం ఉంటున్న సుమారు 60 కుటుంబాలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ లైన్‌కు 1 కిలోమీటర్ లోపు కొత్త విద్యుత్ కనెక్షన్ తీసుకునే గృహ వినియోగదారులకు ప్రభుత్వం దూరం ఆధారిత ఛార్జీలను రద్దు చేసి, నేరుగా సామర్థ్యం లోడ్ ఆధారిత ఫిక్స్‌డ్ ఛార్జీలను అందుబాటులోకి తెచ్చిన సందర్భంగా దమ్మపేట ఏ.ఇ సాయి కిరణ్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ వర్గాల ప్రజలకు కొత్త విద్యుత్ కనెక్షన్లు పొందేందుకు తెలంగాణ ప్రభుత్వం భారీ రాయితీలను, తక్కువ సామర్థ్యపు కనెక్షన్లకు ప్రత్యేక వెసులుబాట్లను కల్పిస్తుందని త్వరలోనే యల్.టి లైన్ లాగి, ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేసి కరెంట్ కనెక్షన్ ఇస్తాము అని దానికి గాను ఆధార్, కులం సర్టిఫికెట్, పంచాయతీ తరపున నివాస ధృవీకరణ సర్టిఫికెట్ ఇవ్వాలి అని తెలియజేశారు. అనంతరం దమ్మపేట మండల కేంద్రంలో విద్యుత్ లో ఓల్టేజ్ లోడ్ పునరుద్ధరించడానికి మూడు కొత్త ట్రాన్స్ఫార్మర్ లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి బండి అనంత్ కుమార్, ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, ధర్మసోతు పద్మ, పూనెం పోలమ్మ, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు దాసరోజు రామబ్రహ్మం, రామారావు, చిన్నశెట్టి గోపి, పగడాల కృష్ణారావు, గట్ల సర్వేశ్వరరావు, చక్రపు మల్లేశ్వరరావు, రొయ్యల కుమార్, వనమాల శ్రీనివాసరావు, శంకరవర అయ్యప్ప, మళ్ళా చిన్నా తదితరులు పాల్గొన్నారు.

# సంతానం కోసం ఎదురుచూస్తున్న దంపతులకు వరం...

## - భద్రాచలంలో ఒయాసిస్ ఫెర్టిలిటీ సేవల ప్రారంభం
## - ఇక దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేదు
## - రాధా హాస్పిటల్‌లోనే అత్యాధునిక ఫెర్టిలిటీ చికిత్సలు
## - ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకటరావు చేతుల మీదుగా సేవల ప్రారంభం
## - వేలాది కుటుంబాల్లో కొత్త ఆశలు



భద్రాచలం, జూన్ 1 (వుదయం ప్రతినిధి): ప్రతి దంపతుల జీవితంలో తల్లిదండ్రులు కావడం ఒక మధురమైన కల. కుటుంబంలో చిన్నారి అడుగుల కోసం సంవత్సరాల తరబడి ఎదురుచూస్తూ, ఎన్నో ఆశలు, ఆవేదనలు, ప్రార్థనల మధ్య గడిపే దంపతులు సమాజంలో ఎంతోమంది ఉన్నారు. అలాంటి వారి జీవితాల్లో కొత్త వెలుగులు నింపేందుకు దేశవ్యాప్తంగా విశ్వసనీయ వైద్య సేవలు అందిస్తున్న ఒయాసిస్ ఫెర్టిలిటీ సంస్థ, ఇప్పుడు రాధా హాస్పిటల్స్ సహకారంతో భద్రాచలం ప్రజలకు తన సేవలను అందుబాటులోకి తీసుకువచ్చింది.

సోమవారం ఉదయం భద్రాచలంలో నిర్వహించిన కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకటరావు ప్రత్యేక ఫెర్టిలిటీ సేవల వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల ప్రజలకు కూడా నగర స్థాయి వైద్య సేవలు అందుబాటులోకి రావడం ఎంతో సంతోషకరమని పేర్కొన్నారు.

ఇప్పటి వరకు సంతానలేమి సమస్యలకు నాణ్యమైన చికిత్స కోసం హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం వంటి నగరాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉండేది. ప్రయాణ ఖర్చులు, వసతి సమస్యలు, సమయాభావం వంటి కారణాలతో అనేక మంది సరైన చికిత్స పొందలేకపోయేవారు. ఇప్పుడు అదే స్థాయి సేవలు భద్రాచలంలోనే అందుబాటులోకి రావడంతో గోదావరి పరివాహక ప్రాంత ప్రజలకు ఇది ఒక గొప్ప వరంగా మారింది. ఒయాసిస్ ఫెర్టిలిటీ సంస్థ దేశవ్యాప్తంగా వేలాది కుటుంబాలకు సంతాన సౌభాగ్యాన్ని అందించి విశ్వాసాన్ని సంపాదించుకుంది. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం, నిపుణులైన వైద్య బృందం, ప్రపంచ ప్రమాణాల చికిత్సా విధానాలతో ఈ సంస్థ ప్రత్యేక గుర్తింపు పొందింది. ఇప్పుడు అదే నైపుణ్యం, అనుభవం భద్రాచలం ప్రజలకు అందించబడుతోంది.

ఈ సేవలను ప్రముఖ మహిళా వైద్య నిపుణురాలు డాక్టర్ అలీనా శాంతి పర్యవేక్షించనున్నారు. మహిళల ఆరోగ్య సంరక్షణ, గర్భధారణ సమస్యలు, హార్మోన్ల అసమతుల్యత, వంధ్యత్వ చికిత్సలు, గైనకాలజీ సంబంధిత సమస్యల పరిష్కారంలో ఆమెకు విశేష అనుభవం ఉంది. ప్రతి రోగిని వ్యక్తిగతంగా పరిశీలించి, వారి సమస్యలకు తగిన చికిత్స అందించేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించనున్నట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ అలీనా శాంతి మాట్లాడుతూ, "సంతానం కోసం ఎదురుచూస్తున్న ప్రతి దంపతుల మనోవేదనను మేము అర్థం చేసుకుంటాం. వారిలో ఆశలను నింపడం, సరైన వైద్య సలహాలు అందించడం, అత్యాధునిక చికిత్సల ద్వారా వారి కలలను నిజం చేయడం మా లక్ష్యం. భయపడకుండా ముందుకు వచ్చి వైద్యులను సంప్రదిస్తే అనేక సమస్యలకు పరిష్కారం లభిస్తుంది" అని అన్నారు.

ఆమె ఇంకా మాట్లాడుతూ, సంతానలేమి అనేది కేవలం మహిళల సమస్య మాత్రమే కాదని, పురుషులు మరియు మహిళలు ఇద్దరికీ సంబంధించిన వైద్య కారణాలు ఉండవచ్చని చెప్పారు. అందుకే ఇద్దరూ కలిసి పరీక్షలు చేయించుకోవడం ద్వారా సమస్య మూలాలను గుర్తించి సరైన చికిత్స అందించడం సులభమవుతుందని వివరించారు. ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకటరావు మాట్లాడుతూ, "ప్రజల ఆరోగ్యం కోసం ఆధునిక వైద్య సేవలు గ్రామీణ ప్రాంతాలకు చేరుకోవాలి. ఒయాసిస్ ఫెర్టిలిటీ మరియు రాధా హాస్పిటల్స్ సంయుక్తంగా భద్రాచలం ప్రజలకు అందిస్తున్న ఈ సేవలు అనేక కుటుంబాల్లో ఆనందాలను నింపుతాయి. పిల్లల కోసం ఎదురుచూస్తున్న దంపతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని నిపుణుల సలహాలు పొందాలి" అని సూచించారు. ఈ కేంద్రంలో మహిళల ఆరోగ్య పరీక్షలు, ఫెర్టిలిటీ అంచనాలు, గర్భధారణకు ముందస్తు సలహాలు, వంధ్యత్వ చికిత్సలు, ఆధునిక నిర్ధారణ పరీక్షలు, ప్రత్యేక వైద్య సలహాలు వంటి అనేక సేవలు అందించబడనున్నాయి. అత్యంత గోప్యతతో, రోగుల వ్యక్తిగత వివరాలను రక్షిస్తూ సేవలు అందించనున్నట్లు వైద్యులు తెలిపారు. భద్రాచలం, దుమ్ముగూడెం, చర్ల, బూర్గంపాడు, కూనవరం, వీఆర్ పురం, అశ్వారావుపేట, మణుగూరు తదితర ప్రాంతాల ప్రజలు ఈ సేవలను సులభంగా వినియోగించుకోవచ్చని నిర్వాహకులు తెలిపారు. ముఖ్యంగా ఆర్థిక, సామాజిక ఇబ్బందుల కారణంగా చికిత్సలకు దూరమవుతున్న కుటుంబాలకు ఈ కేంద్రం ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. కుటుంబంలో చిన్నారి నవ్వులు వినాలనే కలతో ఎదురుచూస్తున్న వేలాది దంపతులకు



భద్రాచలంలో ప్రారంభమైన ఒయాసిస్ ఫెర్టిలిటీ సేవలు కొత్త ఆశలను, కొత్త అవకాశాలను తీసుకువచ్చాయి. తల్లిదండ్రులు కావాలనే ప్రతి కలను సాకారం చేసే దిశగా రాధా హాస్పిటల్స్ మరియు ఒయాసిస్ ఫెర్టిలిటీ కలిసి ముందుకు సాగుతున్నాయని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, హాస్పిటల్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు, వివిధ సంఘాల నాయకులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. 'పిల్లల కోసం ఎదురు చూస్తున్న ప్రతి కుటుంబానికి ఆశాకిరణం... భద్రాచలంలోనే అత్యాధునిక ఫెర్టిలిటీ సేవలు అందుబాటులోకి రావడం ఒక చారిత్రాత్మక ముందడుగు".

# ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా




చండూరు, జూన్ 01 (వుదయం): మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి జన్మదిన వేడుకలను చండూరు మండలంలోని 19 గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. గ్రామాల్లో కేక్ కటింగ్ కార్యక్రమాలు చేపట్టి ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పలు చోట్ల అన్నదాన కార్యక్రమాలు, పండ్ల పంపిణీ, మొక్కల నాటకం వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రజల ఆశయాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగించాలని ఆకాంక్షిస్తూ ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొరిమి ఓంకారం, నాయకులు కావలి ఆంజనేయులు, మార్కెట్ డైరెక్టర్ భూతరాజు ఆంజనేయులు, వివిధ గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చివరి గింజ వరకు కొంటాం

### - రైతులకు భరోసా ఇచ్చిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



సూర్యాపేట జూన్:01 (వుదయం ప్రతినిధి): రైతులు పండించిన ధాన్యాన్ని గింజ నష్టం లేకుండా పారదర్శకంగా కొనుగోలు చేస్తున్నామని రాష్ట్ర పౌర సరఫరాల, భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన అనంతరం, తహసీల్దార్ కార్యాలయంలో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్‌తో కలిసి మీడియాతో మాట్లాడారు న్న రకం ధాన్యానికి క్వింటాల్‌కు రూ.500 బోనస్తో కలిపి మద్దతు ధర చెల్లిస్తున్నాం జిల్లాలో 354 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు. ఎలాంటి ఆటంకాలు రాకుండా అదనపు ఆదాయ సాంకేతిక పరికరాలు సిద్ధం. 1 రైస్ మిల్లులను కేంద్రాలకు అనుసంధానం చేశాం. మరో 22 మిల్లులను అదనంగా సిద్ధం చేశాం.బీహార్, పశ్చిమ బెంగాల్‌లో ఎన్నికల కారణంగా కూలీలు, లారీల కొరత వల్ల కొంత జాప్యం జరిగింది. పోలీసు సహకారంతో ఇసుక, సిమెంట్ లారీలను ధాన్యం రవాణాకు మళ్లించాం. అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని కూడా పూర్తి మద్దతు ధరతో కొంటున్నాం. కొనుగోలు చేసిన 48-72 గంటల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బు జమ చేస్తున్నాం. గత ప్రభుత్వంతో పోలిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి సీజన్‌లో రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు చేస్తోంది. దేశంలో యాసంగి వరి ధాన్యం సరఫరాలో 63% తెలంగాణ నుంచే. వరి ఉత్పత్తి, కొనుగోళ్లలో తెలంగాణ నంబర్ వన్ కేంద్రాల్లో పేరుకుపోయిన ధాన్యాన్ని జూన్ 4లోగా పూర్తిగా తరలించి కొనుగోలు ప్రక్రియ ముగించాలని కలెక్టర్‌ను ఆదేశించాం. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు కమిషన్ సభ్యుడు చెవిటి వెంకన్న యాదవ్, జిల్లా ఎస్పీ కే. నరసింహ, డీఆర్డీఓ పి.డి. సన్యాసయ్య, డీఎస్ఓ మోహన్ బాబు, ఆర్డీఓ వేణుమాధవరావు, తహసీల్దార్ హరిప్రసాద్, ఎంపీడీఓ లాజర్, ఏపీఎం లక్ష్మి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గుడిపాటి నరసయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ వై. చామంతి-నరేష్, పీఏసీఎస్ చైర్మన్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ ప్రజల మధ్య 'కోమటిరెడ్డి' బర్త్‌డే వేడుకలు

### - మునుగోడు క్యాంప్ కార్యాలయంలో ఘనంగా జన్మదిన వేడుకలు
### - సతీమణి లక్ష్మితో కలిసి 59 మొక్కలు నాటిన రాజగోపాల్ రెడ్డి
### - రక్తదాన శిబిరంలో యువత ఉత్సాహం; తరలివచ్చిన నేతలు, అభిమానులు




చండూరు – మునుగోడు, జూన్ 01 (వుదయం): మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి 59వ జన్మదిన వేడుకలు నియోజకవర్గ ప్రజలు, అభిమానులు, కుటుంబ సభ్యుల మధ్య అత్యంత వైభవంగా జరిగాయి. మునుగోడులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం సోమవారం నాడు జనసందోహంగా మారింది. తన 59వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా రాజగోపాల్ రెడ్డి తన సతీమణి లక్ష్మితో కలిసి క్యాంపు కార్యాలయ ఆవరణలో 59 మొక్కలను నాటారు. ప్రకృతిని రక్షించుకోవడం అందరి బాధ్యతని, అందుకే ఈ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. రాజగోపాల్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని క్యాంపు కార్యాలయం హాల్లో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరానికి యువత నుంచి భారీ స్పందన లభించింది. ఈ శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి, రక్తాన్ని దానం చేసిన యువకులను అభినందించారు. ప్రాణపాయంలో ఉన్నవారిని ఆదుకునేందుకు రక్తదానం చేయడం అభినందనీయమని ఆయన కొనియాడారు. అంతకుముందు, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వేద పండితులు రాజగోపాల్ రెడ్డి దంపతులకు వేద ఆశీర్వచనం చేసి, తీర్థప్రసాదాలు అందజేశారు."నా 59వ జన్మదిన వేడుకలను ఇలా నియోజకవర్గ ప్రజలు, నా కుటుంబ సభ్యుల మధ్య జరుపుకోవడం ఎంతో సంతోషాన్ని, తృప్తిని ఇచ్చింది." కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే కుటుంబ సభ్యులతో కలిసి కేక్ కటింగ్ అనంతరం ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి తన సతీమణి లక్ష్మి, కుమారుడు సంకీర్త్ రెడ్డి, కోడలు తరుణ్య, మనమరాలు వాన్యతో పాటు ఇతర కుటుంబ సభ్యులు, బంధువుల మధ్య కేక్ కట్ చేసి శుభాకాంక్షలు అందుకున్నారు.రాజగోపాల్ రెడ్డికి శుభాకాంక్షలు తెలపడానికి మునుగోడు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల ప్రజలు, ముఖ్య నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యలు ప్రత్యేకంగా విచ్చేసి రాజగోపాల్ రెడ్డికి శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

నియోజకవర్గ అధికారులు, పోలీసు ఉన్నతాధికారు లతో పాటు ఉమ్మడి నల్గొండ జిల్లాకు చెందిన పలువురు కాంగ్రెస్ ముఖ్య నాయకులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు.తన పుట్టినరోజుకు బొకేలు, శాలువాలు తీసుకురావద్దని, పేద విద్యార్థులకు ఉపయోగపడే నోట్ బుక్స్, పెన్నులు తీసుకురావాలని రాజగోపాల్ రెడ్డి ముందుగానే పిలుపునిచ్చారు. ఈ పిలుపునకు స్పందించిన అభిమానులు, నాయకులు పెద్ద ఎత్తున నోట్ పుస్తకాలు, పెన్నులను ఆయనకు బహుమతిగా అందజేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు.

# ప్రజా వినతులను సత్వరమే పరిష్కరించాలి

### - జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
### - ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్



ఖమ్మంవుదయంబ్యూరో జూన్ 01: ప్రజా వినతులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు. కామేపల్లి మండలం సాతాని గూడెం గ్రామానికి చెందిన కన్నేటీ రంగయ్య ముచ్చర్ల రెవెన్యూ గ్రామ పరిధిలో సర్వే నెంబర్ 255, 262లో ఆరు ఎకరాల 20 గుంటలు వ్యవసాయ సాగు భూమి ఉందని, ఈ పొలంలోకి వెళ్ళుటకు దారి చూపించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం రూరల్ మండలం గోళ్ళపాడు గ్రామానికి చెందిన ఎం.వెన్నెల తనకు తల్లి తండ్రులు లేరని, 10వ తరగతి ఉత్తీర్ణత 493 మార్కులతో సాధించడం జరిగిందని, తనకు ఎం.పి.హెచ్.డబ్ల్యు లో సీట్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఆర్.సి.ఓ బీసీ సంక్షేమ శాఖకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. చింతకాని మండలం పాతర్లపాడు గ్రామానికి చెందిన కె.వెంకటేశ్వర్లు భవన నిర్మాణ కార్మికులకు అందించే ప్రసూతి ఆర్థిక సహాయం తనకు అందించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, లేబర్ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి నీటి సౌకర్యం కల్పించాలని వినతి



ఇల్లందు, మే 1,(వుదయం): మున్సిపల్ పరిధిలోని 22వ వార్డు మసీద్ లైన్, రామాలయం వెనుక లైన్ కు మంచినీరు రాక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే మంచినీటిని సరఫరా చేయాలని సింగరేణి 24 ఏరియా సివిల్ సూపర్వైజర్ మహేష్ కు సోమవారం 22వ వార్డు కౌన్సిలర్ కొర్లపాటి శివ కిరణ్ వినతి పత్రం అందజేశారు. 22వ వార్డు మస్జిదు లైన్, రామాలయం వెనుక లైన్ కు మంచినీరు రాక సుమారుగా ఐదు రోజులు కావస్తుందని తెలిపారు. వేసవికాలం కావడంతో మంచినీరు లేక ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు. సింగరేణి అధికారులు స్పందించి మంచినీటిని సరఫరా చేసి ప్రజల ఇబ్బందులను తీర్చాలని కోరారు.

# సూర్యాపేటలో సభ్యత్వ సునామీ

### - జర్నలిస్టులకు భరోసా ఇస్తున్న టియుడబ్ల్యూజే ఐజేయు



సూర్యాపేట జూన్ 1 (వుదయం ప్రతినిధి) : జర్నలిస్టుల సమస్యలపై ఎల్లప్పుడూ రాజీలేని పోరు సల్పుతూ, అర్థ శతాబ్ద కాలంగా సమరశీల పోరాటాలు నిర్వహిస్తున్నామని టియుడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు చలసాని శ్రీనివాసరావు అన్నారు. టియుడబ్ల్యూజే ఐజేయు సభ్యత్వ క్యాంపెయిన్‌లో భాగంగా సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో సీనియర్ జర్నలిస్టులు ఎస్కే ఆసిఫ్, ఎస్కే అహ్మద్ లకు యూనియన్ సభ్యత్వం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పాలకులు ఎవరైనా జర్నలిస్టుల పక్షాన నిలబడే సంఘం టియుడబ్ల్యూజే ఐజేయు మాత్రమేనని స్పష్టం చేశారు. జిల్లాలో అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్లు, హెల్త్ కార్డులు, ఇండ్లు, ఇండ్ల స్థలాలు అందజేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. అలాగే తెలంగాణ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో త్వరలో జిల్లాలో జర్నలిస్టుల వృత్తి నైపుణ్యం పెంపుదలకు శిక్షణ తరగతులు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కృష్ణ బంటు, సీనియర్ జర్నలిస్టులు షేక్ రషీద్, గుడిపూడి రామకృష్ణ, తండు వెంకన్న, కందుకూరి యాదగిరి, షేక్ జహీర్, కొండ్లె కృష్ణయ్య, రామచంద్ర రాజు, దుస్సా చంద్రశేఖర్, దుర్గం బాలు, పోలోజు సందీప్, వెంకట్, మధు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




# దీర్ఘకాల ప్రభుత్వ సేవల అనంతరం ఘన వీడ్కోలు: జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

### 11 మంది ప్రభుత్వ ఉద్యోగుల రిటైర్మెంట్ నేపథ్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



ఖమ్మం, వుదయం బ్యూరో జూన్ 01: సోమవారం కలెక్టరేట్ లో మే 31, 2026 నాటికి పదవి విరమణ పొందిన 11 మంది ఉద్యోగుల పదవీ విరమణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ఉద్యోగుల సేవలను కొనియాడారు.

గిరిజన సంక్షేమ శాఖలో హెడ్మాస్టర్ గా పనిచేసిన అజ్మీర రాములు, డీటీ శ్రీనివాస్, సోషల్ స్కూల్ అసిస్టెంట్ గా పనిచేసిన శ్యామ్ సుందర్ రావు, కామాటి బోడ బాసు, రెవెన్యూ శాఖలో నాయబ్ తహసిల్దార్ గా పని చేసిన సయ్యద్ రెహ్మాన్, పశుసంవర్ధక శాఖ పరిధిలో లైవ్ స్టాక్ అధికారిగా పని చేసిన ఎన్.రాంబాబు, సత్తుపల్లి ఏరియా ఆసుపత్రిలో ఎంఎన్ఓ గా పని చేసిన రామ చంద్రరావు, పంచాయతీ శాఖలోని పంచాయతీ కార్యదర్శి ఎం.వెంకటరమణ, సర్వే ల్యాండ్ రికార్డ్స్ లో కార్యాలయ సపోర్టుగా పనిచేసిన ఫాతిమా, సెరికల్చర్ విభాగంలో డిప్యూటీ డైరెక్టర్ గా పని చేసిన ముత్యాలు అసిస్టెంట్ డైరెక్టర్ గా పని చేసిన రేణు శర్మ పదవి విరమణ వేడుకలు బాగా జరిగాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ 30 నుంచి 35 సంవత్సరాల పాటు ప్రభుత్వ సేవలు నిర్విరామంగా అందించి నేడు పదవి విరమణ పొందుతున్న అధికారులకు , సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పదవీ విరమణ తర్వాత వారు జీవితం ప్రశాంతంగా, ఆరోగ్యవంతంగా జీవించాలని కలెక్టర్ ఆకాంక్షిం చారు అనంతరం పదవి విరమణ పొందిన ఉద్యోగులను జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, పదవి విరమణ పొందిన ఉద్యోగుల కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇండ్లతోనే పేదల సొంతింటి కల సాకారం: మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు



చండూరు, జూన్ 01 (వుదయం): పేదల సొంతింటి కలను నెరవేర్చడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం ఎన్నో పేద కుటుంబాల్లో వెలుగులు నింపుతోందని చండూరు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు అన్నారు. తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా సోమవారం చండూరు మున్సిపాలిటీ వ్యాప్తంగా భారీ ఎత్తున గృహ ప్రవేశాలు నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా లక్ష గృహ ప్రవేశాలు జరపాలనే ప్రభుత్వ సంకల్పంలో భాగంగా, చండూరు మున్సిపాలిటీ పరిధిలో పూర్తయిన 61 ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశాల వేడుకలను పాలకవర్గం ఆధ్వర్యంలో పండుగ వాతావరణంలో జరిపారు. మున్సిపాలిటీ పరిధిలోని చండూరు, అంగడిపేట, లకినేనిగుడెం ప్రాంతాల్లో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, కమిషనర్ ఎల్. మల్లేశం, వైస్ చైర్మన్ భూతరాజు దశరథలు కలిసి గృహ ప్రవేశాలు చేసిన లబ్ధిదారుల ఇండ్లకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ చండూరు మున్సిపాలిటీకి మొత్తం 186 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా, అందులో 138 ఇండ్లు వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయని తెలిపారు. అందులో భాగంగానే నేడు ఒకేరోజు 61 ఇండ్లు పూర్తి చేసుకుని గృహ ప్రవేశాలు జరుపుకోవడం సంతోషదాయకమన్నారు. మున్సిపాలిటీ పరిధిలో అర్హులైన ప్రతి ఒక్క పేదవానికి సొంతిల్లు దక్కాలనేదే తమ లక్ష్యమని, తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకం పేదలకు ఒక వరం లాంటిదని పేర్కొంటూ లబ్ధిదారులైన దంపతులకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సామూహిక గృహ ప్రవేశాల కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎల్. మల్లేశం, వైస్ చైర్మన్ భూతరాజు దశరథలతో పాటు కౌన్సిల్ సభ్యులు శ్రీమతి జెల్ల ధనమ్మ శ్రీనివాస్, కోడి సుష్మ వెంకన్న, కటకం రమేష్ పాల్గొన్నారు. అలాగే కో-ఆప్షన్ సభ్యులు కల్లెట్ల చంద్రకళ మారయ్య, మొగుదాల సత్తమ్మ వెంకన్న, షేక్ సలీమా షరీఫ్, వార్డ్ ఆఫీసర్లు జి. శ్రీరాములు, బి. సాయిరాం, బిల్ కలెక్టర్లు, మున్సిపల్ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఈ పత్రికా ప్రకటన ఆధారంగా వార్తా కథనం ఇలా రాయవచ్చు:

### - జల్ సంచయ్ జల్ భాగీదారిలో నల్గొండకు రాష్ట్రంలో రెండో స్థానం



నల్గొండ, జూన్ 1: కేంద్ర ప్రభుత్వం చేపట్టిన "జల్ సంచయ్ జల్ భాగీదారి" కార్యక్రమంలో నల్గొండ జిల్లా రాష్ట్రంలో రెండో స్థానంలో నిలవడం పట్ల జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను అభినందించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం అనంతరం వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించిన కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఈ కార్యక్రమం కింద లక్షా 50 వేల పనులు చేపట్టాలని లక్ష్యంగా నిర్దేశించగా, ఇప్పటికే లక్షా 29 వేల పనులను పూర్తి చేసి రాష్ట్రంలో రెండో స్థానాన్ని సాధించినట్లు తెలిపారు. ఈ విజయానికి కృషి చేసిన జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ, పంచాయతీ శాఖ అధికారులు, సిబ్బంది, మండలాల ప్రత్యేక అధికారులను ప్రత్యేకంగా అభినందించారు. ప్రభుత్వ పథకాల అమలులో ఇదే విధమైన సమన్వయం కొనసాగించి జిల్లాను మరింత అభివృద్ధి పథంలో నడిపించాలని ఆయన సూచించారు. జూన్ 1 నుంచి 5 వరకు నిర్వహించనున్న "స్వచ్ఛ గావ్ సురక్ష జల్ వాయు" కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అన్ని శాఖల అధికారులు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికను ఆవిష్కరించారు. ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జూన్ 1 నుంచి 12 వరకు పర్యావరణ వారోత్సవాలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. పర్యావరణ అవగాహన, ప్రపంచ సైకిల్ దినోత్సవం, విద్యార్థులకు క్విజ్ పోటీలు, ప్రపంచ పర్యావరణ దినోత్సవం, ప్రకృతి కార్యక్రమాలు, కమ్యూనిటీ పర్యావరణ కార్యక్రమాలు, వన్యప్రాణుల పరిరక్షణపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వివరించారు. ప్రభుత్వ ఉద్యోగుల ఆరోగ్య కార్డులు, సర్వీస్ రిజిస్టర్ల ఆన్‌లైన్ అప్‌డేషన్‌కు సంబంధించి అన్ని శాఖలు ఐఎంఎఫ్ పోర్టల్‌లో వివరాలను వెంటనే అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. ప్రజావాణిలో అందిన ఫిర్యాదులను జాప్యం లేకుండా పరిష్కరించాలని సూచించారు. ఈ సోమవారం ప్రజావాణిలో రెవెన్యూ శాఖకు 43, ఇతర శాఖలకు 75 కలిపి మొత్తం 118 ఫిర్యాదులు అందినట్లు తెలిపారు. సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, జెడ్పీ సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, డీఆర్డీఓ శేఖర్ రెడ్డి, డీఎఫ్‌వో ఎస్. రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ప్రపంచ పర్యావరణ దినోత్సవం, సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్‌పై రూపొందించిన గోడపత్రికలను కలెక్టర్ ఆవిష్కరించారు.

# మంత్రి పదవి అసూయతో కుట్ర

**- ఈటలపై తప్పుడు ఫ్లెక్సీలు**

**- బీసీ సంఘ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ బోళ్ళ కరుణాకర్ ధ్వజం**



సూర్యాపేట జూన్ :1 (వుదయం ప్రతినిధి) : తెలంగాణ ఉద్యమ నాయకుడు, మల్కాజిగిరి ఎంపీ, బీజేపీ రాష్ట్ర ప్రముఖ నేత ఈటల రాజేందర్ పై తప్పుడు ఆరోపణలతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం దుర్మార్గపు చర్య అని బీసీ సంఘ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ బోళ్ళ కరుణాకర్ మండిపడ్డారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, రాత్రికి రాత్రి దొంగచాటుగా ఫ్లెక్సీలు పెట్టి ప్రజలను తప్పుద్రోవ పట్టించే ప్రయత్నం చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఉమ్మడి ఏపీలో సుదీర్ఘకాలం ఎమ్మెల్యేగా, తెలంగాణ తొలి ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రిగా పనిచేసిన రాజేందర్ ప్రజల మద్దతుతో తిరుగులేని నాయకుడిగా ఎదిగారని తెలిపారు. రాజేందర్ ఎదుగుదలను జీర్ణించుకోలేని కొందరే ఈ చర్యకు పాల్పడి ఉంటారని, వారిని గుర్తించి చట్టపరంగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. కేంద్ర మంత్రివర్గ విస్తరణలో రాజేందర్‌కు స్థానం లభించబోతుందనే అసూయతో సొంత పార్టీలోని కొందరే ఈ కుట్రకు తెరతీశారనే అనుమానం వ్యక్తం చేశారు. "రాజేందర్ జీవితం తెలంగాణ సమాజానికి తెరిచిన పుస్తకం. ఆయనపై ఎన్ని ఆరోపణలు చేసినా ప్రజలు నమ్మరు" అని ధ్వజమెత్తారు. ఈ సమావేశంలో బీసీ విద్యార్థి సంఘ జేఏసీ చైర్మన్ వీరబోయిన లింగయ్య యాదవ్, బీసీ సంఘ రాష్ట్ర నాయకులు ముద్ద బిక్షపతి యాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు బొర్ర విజయ్, జిల్లా నాయకులు పేరాల సాయి, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులను మోసం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం

**- ఎంఎస్పి ఆర్డర్ ప్రతులను దగ్ధం చేసిన అఖిలభారత ఐక్య రైతు సంఘం**





ఇల్లందు,మే1,(వుదయం) : ఎంఎస్పీ ఆర్డర్ ప్రతులను గ్రామ గ్రామానదగ్నం చేయాలని ఎస్ కే యం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఇల్లందు మండలం పోలవరం గ్రామంలో బొడ్రాయి సెంటర్లో అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకేఎస్) పోలారం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఎంఎస్పి ఆర్డర్ ప్రతులను దగ్ధం చేశారు తదానంతరం జరిగిన సభకు వజ వీరభద్రం అధ్యక్ష వహించగా. అఖిలభారత ఐక్య రైతు సంఘం డివిజన్ అధ్యక్షులు శ్రీరామ్ కోటయ్య. ఇల్లందు మండల అధ్యక్షులు జూకంటి కాంది సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కొమరారం ప్రాంతీయ కమిటీ సహాయ కార్యదర్శి మోడం రాంబాబు లు మాట్లాడుతూ 12 సంవత్సరాలుగా దేశాన్ని పాలిస్తున్న బిజెపి నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం ప్రజా ద్రోహ పరిపాలనను రైతాంగం గుర్తించి పోరాటాలకు సన్నద్ధం కావాలని పిలుపుని చారు అమెరికా సామ్రాజవాదానికి డబ్ల్యుటివో విధానాలకు లొంగిపోయిన కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా రైతాంగం పోరాటానికి సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలోని ఆర్థిక వ్యవహారాల మంత్రివర్గ ఉప సంఘం (సిసిఈపి )14 రకాల ఖరీఫ్ పంటలకు కనీస మద్దతు ధర ఎం ఎస్ పి 2026 2027 సంవత్సరంనకు పెంచడానికి నిర్ణయం తీసుకుంది 12 సంవత్సరాల క్రితం అధికారంలోకి రాకపూర్వం స్వామినాథన్ కమిటీ సిఫార్సును అనుసరించి సమగ్ర వ్యవసాయ ఉత్పత్తి ఖర్చుల ప్రతిపాదికన కనీస మద్దతు ధరను నిర్ణయిస్తామని కేంద్ర ప్రభుత్వం వాగ్దానం చేసింది .కానీ ఏనాడు ఆ ఊసుకే పోలేదు దేశ రైతాంగం యావత్తు రోడ్డుపైకెక్కిఆందోళనకు పూనుకున్న కేంద్ర ప్రభుత్వం మౌనం వహిస్తుందన్నారు ఈ కార్యక్రమంలో భూక్య పాష కుంజ సమ్మయ్య. రమేష్ గణేష్ .కోటేష్ .రామనాథం జనార్ధన్ .రాజేష్ .కృష్ణ లక్ష్మయ్య . చంద్రశేఖర్ .కిరణ్ .నారాయణ .లక్ష్మీనారాయణ .సంపత్ . తదితరులు పాల్గొన్నారు

# జాతీయ స్థాయిలో మెరిసిన ఆదివాసీ ఆణిముత్యం:మోకాళ్ళ శరత్ చంద్ర

**- జేఈఈ అడ్వాన్స్ 2026లో - మోకాళ్ళ శరత్ చంద్ర ప్రభంజనం!**

**- జాతీయ స్థాయి ర్యాంక్ 382 - కేటగిరీ ర్యాంక్: 4 (జాతీయ స్థాయిలో నాలుగవ స్థానం)**




ఇల్లందు, మే 1 (వుదయం) : లక్ష్యం స్పష్టంగా ఉంటే ఆకాశమే హద్దు అని నిరూపించాడు ఈ ఆదివాసీ కోయ బిడ్డ. పట్టుదలే ఇంధనంగా, క్రమశిక్షణే మార్గదర్శిగా సాగి.. నేడు దేశవ్యాప్త మేధావుల సరసన నిలిచాడు. అంకెల్లో అద్భుతం లిమేధస్సులో అగ్రస్థానంలిఇల్లందు మండలం, సుభాష్ నగర్ గ్రామ పంచాయతీ పరిధిలోని కొమురభీమ్ కాలనీకి చెందిన శరత్ చంద్ర సాధించిన ఈ విజయం వెనుక అతని తల్లిదండ్రులు, ఉపాధ్యాయ దంపతులు మోకాళ్ళ మోహన్ రావు - పాయం స్వరూపల కృషీవలురుగా నిలిచారు. వారు కేవలం వృత్తికే పరిమితం కాకుండా, సమాజ సేవలో, నిరుపేద విద్యార్థులకు అండగా నిలుస్తూ 'చదువుల అమ్మ ఒడిలోనే ఆదర్శం' ఉందని చాటిచెప్పారు. చిన్నప్పటి నుంచే శరత్‌చంద్రకు కు గణితంపై ఉన్న మక్కువను గుర్తించి, అతనికి సరైన దిశానిర్దేశం చేస్తూ, ఒక ప్రణాళికాబద్ధమైన చదువును అందించారు. అడవి బిడ్డల మేధస్సు అసాధారణమని, వారికి సరైన వేదిక దొరికితే అద్భుతాలు సృష్టిస్తారని శరత్ చంద్ర నిరూపించాడు. ఇది ఆదివాసీ విద్యార్థులకు ఎంతో స్ఫూర్తి దాయకంగా నిలుస్తుంది శరత్ చంద్ర తన ఆశయం నెరవేరి, ఐఐటీలోనూ టాపర్‌గా నిలిచి మన జాతి గర్వపడేలా చేయాలని బందు మిత్రులు మనస్ఫూర్తిగా అభినందనములు తెలుపుతున్నారు

అమ్మనాన్నలే తొలిలి గురువులు.. సేవే వారి ఊపిరి శరత్ చంద్ర సాధించిన అద్భుత విజయానికి పునాది, అతని తల్లిదండ్రులైన మోకాళ్ళ మోహన్ రావు పాయం స్వరూప ల ఉన్నతమైన వ్యక్తిత్వం. వృత్తిరీత్యా ఉపాధ్యాయులైన వీరు, కేవలం పాఠశాల గదులకే పరిమితం కాకుండా, సమాజమే ఒక పాఠశాలగా భావించి సేవా దృక్పథంతో అడుగులు వేస్తున్నారు. వారి సేవా పథంలో కొన్ని ముఖ్యాంశాలు: అక్షర సేద్యం - సామాజిక బాధ్యత: ఉపాధ్యాయ వృత్తికి పూర్తి న్యాయం చేస్తూనే, విధి వంచితలైన నిరుపేద పిల్లల చదువుల కోసం తమ వంతు సహాయం అందిస్తున్నారు. "ఆర్థిక ఇబ్బందుల వల్ల ఏ బిడ్డ చదువు ఆగకూడదు" అనే సంకల్పంతో ఎంతో మంది విద్యార్థులను ఉన్నత చదువుల వైపు నడిపిస్తున్నారు.

ఆదర్శవంతమైన తోడ్పాటు : కేవలం ఆర్థిక సాయమే కాకుండా, పేద విద్యార్థులకు సరైన మార్గదర్శకత్వం అందిస్తూ, వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపుతున్నారు. సమాజ సేవ, జాతి సేవలో తాము ముందు ఉంటూ, తమ పిల్లలను కూడా అదే బాటలో నడిపించారు.

విలువలతో కూడిన పెంపకం: ఇతరులకు సహాయం చేయడం వల్ల కలిగే తృప్తిని శరత్ చంద్రకు చిన్నప్పటి నుంచే రుచి చూపించారు. అందుకే నేడు శరత్ చంద్ర కేవలం ఒక ర్యాంకర్ గానే కాకుండా, బాధ్యత గల పౌరుడిగా ఎదుగుతున్నాడు "ఒక ఉపాధ్యాయుడు తలచుకుంటే ఒక తరాన్నే మార్చగలడు" అనడానికి ఈ దంపతులే నిదర్శనం. తమ పిల్లలను గొప్పగా తీర్చిదిద్దుకుంటూనే, పరుల బిడ్డల భవిష్యత్తు కోసం శ్రమిస్తున్న వీరి సేవా దృక్పథం.. నేటి సమాజానికి ఎంతో స్ఫూర్తిదాయకం.

శరత్ చంద్ర ఐఐటీ లోనూ టాపర్ గా నిలిచి గొప్పగా చదివి మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆదివాసీ సంఘాలు... తోటి ఉపాధ్యాయులు...ఆదివాసీ విద్యా సహాయ కేంద్రం , గొండ్వానా ఫౌండేషన్ సభ్యులు మరియు బంధుమిత్రులు... మోకాళ్ళ మోహన్ రావు-స్వరూప దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు

# పేదరికాన్ని గెలిచి డాక్టర్లయిన చర్ల విధ్యార్థులు






చర్ల జూన్ 01 (వుదయం ప్రతినిధి): చర్ల గ్రామంలో పేద కుటుంబాల నుండి వచ్చిన ఇద్దరు విధ్యార్థులు డాక్టర్ వృత్తి పూర్తి చేసుకోవడం చర్ల గ్రామ పెద్దలు వారిని ప్రశంసించారు. డాక్టర్ కళ్యాణి తండ్రి దుర్గారావు చిన్న వెల్డింగ్ దుకాణం కూతురు యంబిబియస్ సీటు రావడంతో సంతోషించాడు కానీ చదివించే స్థోమత లేక పోవడంతో దాతల సహకారం, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు రేగా విష్ణు పౌండేషన్ సహకారంతో ఎంబీబీఎస్ పూర్తి చేసుకోవడం రేగా. కాంతారావు చేతులు మీదుగా సన్మానం పొందడం సంతోషగా ఉందని తెలిపిన డాక్టర్ కళ్యాణి నా వంతుగా పేదలకు సహాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఇంకో విధ్యార్థి డాక్టర్ బేతం చర్ల. సాయి లక్ష్మి తండ్రి వరదరాజు తల్లి రమాదేవి మధ్య తరగతి కుటుంబం అయినా పిల్లలను ఉన్నత చదువులు చదివించారు. వీళ్ల కుటుంబంలో డాక్టర్ సాయి లక్ష్మి అన్న కూడా డాక్టర్ అవడం ఇంకో అన్న ఫారెన్ లో యంఎస్ విధ్యను అభ్యసిస్తున్నాడు. చదువు ఉంటే మనిషి ఏ స్థాయిలో కైనా వెళ్ల వచ్చునని ఇప్పుడు వీళ్లను చూస్తేనే అర్థం అవుతుంది. చర్ల ప్రాంతం దాతలకు కొరవలేదు స్థోమత అనే విషయం పక్కన పెడితే చదువు వుంటే చాలు దాతలు ముందుకు వచ్చి మేమున్నాం అంటూ ప్రోత్సాహించడం మన చర్ల గడ్డ చేసుకున్న పుణ్యం. ఇలా దాతల సహకారంతో గతంలో ఉన్నత విద్య లో డాక్టర్లు గా పూర్తిచేసిన వారు చాలా మంది ఉన్నారు. ఇలా స్థిరపడిన వారు అందరూ ఎంతో కొంత బావితరాల పేద ప్రజలకు సేవ చేసి చర్ల ప్రాంత ఋణం తీర్చుకుంటే బాగుంటుందని సూచించిన మీ కోసం మేమున్నాం చైర్మన్ నీలి. ప్రకాష్,

# జూన్ 10న ఐఎఫ్టియు జిల్లా రాజకీయ తరగతులు,జనరల్ కౌన్సిల్ ను జయప్రదం చేయండి



ఇల్లందు, మే 1,(వుదయం) : జూన్ 10న ఇల్లెందులో జరుగు భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్టియు)జిల్లా రాజకీయ శిక్షణ తరగతులు,జనరల్ కౌన్సిల్ ను జయప్రదం చేయాలని ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జే.సీతారామయ్య,జిల్లా అధ్యక్షులు కొక్కు సారంగపాణి,జిల్లా నాయకులు నరాటి వెంకన్న కార్మికులకు పిలుపునిచ్చారు. సోమవారం మండల పరిధిలోని పెంకు పరిశ్రమలలో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా కేంద్ర ప్రభుత్వం కుదించి కార్మిక హక్కులను కాల రాసిందని విమర్శించారు. ఎన్నికల సందర్భంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీలను విస్మరించిందని అన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను కార్మికవర్గం ఐక్యంగా ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు.

# జేఈఈ అడ్వాన్స్డ్‌లో రేస్ విజయభేరి




కోదాడ, జూన్ 1(వుదయం) జేఈఈ అడ్వాన్స్-2026 ఫలితాల్లో కోదాడ రేస్ ఐఐటీ అకాడమీ విద్యార్థులు ప్రతిభ చాటారు. ఎల్.శశిరేఖ 1196, కర్ణ కార్తికేయరాజ్ 1539, ఎం.చరణ్‌సాయి గౌడ్ 3581, పి.చాముండేశ్వరి 3809, సిహెచ్.భానుశంకర్ 4539, ఐ.కృష్ణచరణ్ 5961, ఎం.సంజయ్ సిద్ధార్థ 7224, డి.విజయ్ చరణ్ 11107 ఆల్ ఇండియా ర్యాంకులు సాధించినట్లు చైర్మన్ బాణాల వసంత వెంకటరెడ్డి తెలిపారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులను అభినందించారు.

# తాలిపేరు హై లెవెల్ బ్రిడ్జికి పొంచి ఉన్న ప్రమాదం






చర్ల జూన్ 01 (వుదయం ప్రతినిధి) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల పరిధిలోని తాలిపేరు హై లెవెల్ వంతెన నిర్వహణ విషయం లో ఆర్ అండ్ బి అధికారుల నిర్లక్ష్యం ప్రస్ఫుటం గా కనిపిస్తుంది ఆదివారం కురిసిన ఒక మోస్తరు వర్షానికే వంతెన పై నీరు నిలవడం కనబడుతుంది. వంతెనపై నీరు కిందకు వెళ్లే రంధ్రాలు చెత్తతో మూసుకొని పోవడం వల్ల నీరు కిందకు పోకపోవడం వంతెన పైనే నీరు నిలిచిపోవడం వల్ల బ్రిడ్జి పై ఉన్న సిమెంట్ కాంక్రీట్, వేసిన తారు పోవడంతో బ్రిడ్జి దెబ్బతినే అవకాశం ఉందని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. తాలిపేరు హై లెవెల్ వంతెన అప్పటి రహదారులు భవనాల శాఖ మంత్రి తుమ్మల. నాగేశ్వరరావు కృషి తో 2002 సంవత్సరం లో సెంట్రల్ రోడ్ నిధులతో శంకుస్థాపన చెయ్యడం జరిగింది. ఇంత క్రితం వర్షాకాలం వచ్చిందంటే ఈ ప్రాంత ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లాలి అంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఉండేదని. తాలిపేరు వచ్చిన సమయంలో లో లెవెల్ వంతెన పై పది రోజులు నీరు ఉండి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోనేవారని తెలిపారు. పడవ ప్రయాణం చాలా ప్రమాదంగా ఉండేదని అలాంటి క్రమంలో 2000 సంవత్సరం లో పడవ మునిగి సుమారుగా 30 మంది చనిపోవడం జరిగిందని. అలాంటి కష్టాలు ఎదుర్కొన్న ఈ మూడు మండలాల ప్రజలకు హై లెవెల్ వంతెన ప్రధాత తుమ్మల. నాగేశ్వరరావు ఎంతో శ్రమించి ఈ బ్రిడ్జి నిర్మాణం చేస్తే కనీసం బ్రిడ్జి నిర్వహణ విషయం లో ఆర్ అండ్ బి అధికారుల నిర్లక్ష్యం తో దశాబ్దాలు ఉండవలసిన వంతెన ఇప్పటికే ప్రమాదం అంచున ఉన్నదనే విమర్శలు వినిపిస్తున్నాయి. చాలా కాలంగా బ్రిడ్జి పై ప్రయాణం చేయడం నరకయాతన అని చాలా పత్రికలో, ఎలక్ట్రానిక్ మీడియా లో వచ్చిన కనీసం ఈ విషయాన్ని అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. సంవత్సరం క్రితం బ్రిడ్జి కి ఒక పక్క రంగు వేసి సగంలోనే నిధుల కొరత కారణంగా పని నిలిపివేశారు. తాలిపేరు హై లెవెల్ వంతెన నిర్వహణ విషయం ఆర్ అండ్ బి అధికారుల నిర్లక్ష్యం ప్రస్ఫుటం గా కనిపిస్తుంది. దీనిపై భద్రాచలం యంఎల్ఏ డాక్టర్ తెల్లం వెంకట్రావు, జిల్లా అధికారులు, మండల అధికారులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు స్పందించి తాలిపేరు హై లెవెల్ వంతెన నిర్వహణ, పొంచి ఉన్న ప్రమాదం నుంచి రక్షణ కల్పించాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు

# ప్రపంచ ప్రజల వ్యతిరేకి డోనాల్డ్ ట్రంప్ అయితే దేశ ప్రజల వ్యతిరేకి నరేంద్ర మోడీ

**- పోటు రంగారావు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి.**





ఇల్లందు, మే 1,(వుదయం) : ప్రపంచ దేశాలపై దురాక్రమణ యుద్ధాలకు పాల్పడుతున్న నరహంతక అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రపంచ దేశ ప్రజల వ్యతిరేకి అయితే పాసిస్ట్ విధానాలను అమలు చేస్తూ అవినీతి, హంతక పాలన కొనసాగిస్తున్న నరేంద్ర మోడీ భారత ప్రజల వ్యతిరేకంగా ఉన్నారని సిపిఐ ఎంఎల్ ప్రజా పంథా (మాస్ లైన్) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు అన్నారు. సోమవారం ఇల్లందు పట్టణం చంద్రా కృష్ణమూర్తి ట్రస్ట్ భవన్ లో సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా ఇల్లందు మండల కమిటీ ఆధ్వర్యంలో భవిష్యత్ కర్తవ్యాలు, ఉద్యమ,నిర్మాణ సమీక్ష సమావేశం ఇల్లందు మండల నాయకులు శ్రీరామ్ కోటయ్య అధ్యక్షతన జరిగింది. సభ ప్రారంభానికి ముందు జెండా ఆవిష్కరణ పూనెం కుమార్ చేశారు. అమరవీరుల సంతాప తీర్మానాన్ని ఇల్లందు మండల నాయకులు బండారి సత్యం ప్రవేశపెట్టారు. అనంతరం జరిగిన సభలో ముఖ్య వక్తులుగా హాజరైన పోటు రంగారావు, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, సిపిఎంఎల్ ప్రజాపంథా కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ముద్ద బిక్షం, జిల్లా సహాయ కార్యదర్శి నాయిని రాజు హాజరై మాట్లాడుతూ ప్రపంచంలో అమెరికా తన ఆధిపత్యాన్ని చాటుకోవడం కోసం ఆయిల్ సంపదలు అధికంగా కలిగి ఉన్న ఇరాన్, ఇరాక్,లేబనాన్ దేశాలపై యుద్ధం ప్రకటించి అమాయక ప్రజలను చంపివేయడమే కాకుండా ఇరాన్ అధ్యక్షున్ని నిర్ధాక్షణంగా చంపి వేసిందని అన్నారు. ఇరాన్ ధైర్యంతో ఎంతమంది ప్రాణాలు పోయినా ఇరాన్ దేశ అస్తిత్వాన్ని కాపాడుకునేందుకు అమెరికాను ప్రతిఘటించటంతో అమెరికా తీవ్రమైన ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొందని అన్నారు. ఒక్క అమెరికా మాత్రమే కాకుండా ప్రపంచ దేశాలపై ఆర్థిక సంక్షోభం ఏర్పడి నిత్యవసర సరుకుల ధరలు, గ్యాస్, పెట్రోల్,డీజిల్ ధరలు పెరిగి ప్రపంచ దేశాల ప్రజలపై పెను భారం మోపబడిందని అన్నారు. ప్రపంచ దేశాలలో యుద్ధాలు సృష్టి ఆయుధాలు అమ్ముకోవడమే ధ్యేయంగా పెట్టుకున్న అమెరికా నేడు ఆర్థిక సంక్షోభం ఏర్పడి కొట్టుమిట్టాడుతుందని అన్నారు. ప్రపంచ దేశాల దురాక్రమణ యుద్ధాల కారణంగా అమెరికా ప్రపంచ ప్రజల వ్యతిరేకగా మారిందని పేర్కొన్నారు. నేడు దేశంలో మోడీ సైతం ట్రంపు అడుగుజాడల్లోనే ప్రయాణిస్తూ ఆదాని అంబానీలను ప్రపంచ దేశాల పర్యటనలో తిప్పుతూ ఇది దేశ ప్రజల కోసమే అంటూ ఊదరగొడుతున్నాడని అన్నారు. మోడీ అధికారంలోకి రాకముందు ప్రపంచ దేశాల సంపన్నులలో 9 వ స్థానంలో ఉన్న ఆదాని నేడు రెండో స్థానంలోకి వచ్చే అంత సంపద వారికి ఎలా పెరిగిందని ప్రశ్నించారు. నేడు దేశంలో నీట్ ప్రవేశ పరీక్ష పేపర్ల లీకేజీని ప్రోత్సహించి మోడీ ప్రభుత్వం లక్షల మంది విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడిందని అన్నారు. మోడీ ప్రభుత్వం అవినీతి పరులకు, గ్యాంగ్ రేపిస్టులకు అండగా ఉంటూ కుల,మత విభేదాలను సృష్టించి దేశంలో అల్లకల్లోలాలకు కారణమవుతుందని అన్నారు. దేశంలో బిజెపి పాసిధానికి వ్యతిరేకంగా బలమైన ప్రజాస్వామ్య ఉద్యమాలను నిర్మించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా ఇల్లందు డివిజన్ కార్యదర్శి శంకర్, సహాయ కార్యదర్శి ఆర్.బోసు, నవభూమి సీనియర్ జర్నలిస్ట్ తుమ్మలపల్లి ప్రసాద్,ఇల్లందు మండల కార్యదర్శి పూనెం కుమార్, ఇల్లందు మండల సహాయ కార్యదర్శి అజ్మీర బిచ్చ, ఏఐ యూకేఎస్ జిల్లా అధ్యక్షులు బుర్ర వెంకన్న, టి యు సి ఐ జిల్లా కార్యదర్శి యాకూబ్ షావలి, పిఎసిఎస్ మాజీ చైర్మన్ ఆవుల కిరణ్ ,పి డి యస్ యూ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ, పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు యదల్లపల్లి సావిత్రి, నవోదయ జిల్లా అధ్యక్షులు బుర్ర రాఘవులు పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఇల్లెందు మండల నాయకులు జూకంటి గాంధీ, వాంకుడోత్ శంకర్, వెలుగు శాంతారావు,కాంపాటి ప్రసాద్, కోరం ముత్తక్క, దారావత్ దేవా,చాట్ల వెంకన్న కల్తి వెంకన్న, బానోత్ లస్కర్, బానోత్ వీరన్న మోడెం రాంబాబు తదితరులు పాల్గొన్నారు

# సూర్యాపేట జిల్లా యాదవ బిడ్డ సాయి ఘనత

**ఐఐటి అడ్వాన్స్‌డ్‌లో 2823 ర్యాంక్ సాధనతో జిల్లాకు గర్వం**



సూర్యాపేట జూన్: 1 (వుదయం ప్రతినిధి) : సూర్యాపేట జిల్లాకు చెందిన మన్నే సాయి రిత్విక్ ఐఐటీ అడ్వాన్స్ 2026 పరీక్షలో అఖిల భారత ర్యాంక్ 2823 సాధించి జిల్లాకు తలెత్తుకునే ఘనత సాధించారు. హాల్ టికెట్ నంబర్ 266134112 కలిగిన సాయి ఏళ్ల తరబడి క్రమశిక్షణతో చేసిన కృషికి ఇది ఫలితంగా నిలిచింది. సూర్యాపేట జిల్లా యాదవ సామాజిక వర్గం నుంచి వచ్చిన సాయి, ప్రస్తుతం విద్యానగర్‌లో నివాసం ఉంటున్న తల్లిదండ్రుల ప్రోత్సాహంతో ఈ విజయం అందుకున్నారు. తల్లిదండ్రులు కుమారుడి కష్టాన్ని ఎప్పటికప్పుడు ప్రోత్సహిస్తూ, కలను సాకారం చేసుకునేందుకు అండగా నిలిచారు. సాయి విజయం కేవలం కుటుంబానికే కాదు, సూర్యాపేట జిల్లా విద్యార్థులందరికీ స్ఫూర్తిగా మారింది. కష్టపడితే ఏదైనా సాధించవచ్చని తన ర్యాంక్ ద్వారా సాయి నిరూపించారు. సాయి విజయవార్త తెలిసిన వెంటనే బంధువులు, స్నేహితులు, ఉపాధ్యాయులు, సామాజిక సంఘాల నేతల నుంచి అభినందనల వెల్లువలి కురుస్తోంది. జిల్లా స్థాయిలో సాయి ఘనతను ప్రత్యేకంగా గుర్తిస్తూ, భవిష్యత్తులో ఐఐటీలో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అందరూ ఆకాంక్షిస్తున్నారు.

# యాదాద్రి భువనగిరి గణేష్ క్రికెట్ అకాడమీ విజయంలి




భువనగిరి : భువనగిరి పట్టణంలోని నాచీూ డిగ్రీ కాలేజీ గ్రౌండ్‌లో హోటల్ చాలుక్య గ్రాండ్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ముగిసింది . ఈ సందర్భంగా ముదటి బుహుమతి గణేష్ క్రికెట్ అకాడమీ 25000/- 2 వ బహుమతి ఎంఘు 15000/-గెలుచుకున్నారు ఈ టోర్నమెంట్ ను నిర్వహిస్తున్న శ్రీనివాస్ శెట్టి గారికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడు తు క్రీడలు యువతలో క్రమశిక్షణ, జట్టు భావన, నాయకత్వ లక్షణాలను పెంపొందించడంతో పాటు శారీరక, మానసిక దృఢత్వాన్ని కూడా పెంచుతాయని తెలిపారు. యువత క్రీడల్లో చురుకుగా పాల్గొని తమ ప్రతిభను చాటుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి జిల్లా గ్రంధాలయ చైర్మన్ అవేస్ చిస్తీ గారు తదితరులు పాల్గున్నారు

# గంజాయిపై 'రోలెక్స్' నిఘా



కోదాడ, జూన్ 1(వుదయం ): గంజాయి నిర్మూలనలో భాగంగా నార్కోటిక్ డాగ్ 'రోలెక్స్'తో కోదాడ పట్టణంలో సోమవారం పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహించారు. జిల్లా ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు బస్టాండ్, హోటళ్లు, టీ దుకాణాలు, మెడికల్ షాపులు, మద్యం దుకాణాలు తదితర ప్రాంతాల్లో సోదాలు చేపట్టినట్లు టౌన్ సీఐ శివశంకర్ తెలిపారు. గంజాయి వంటి మాదకద్రవ్యాలు యువతను తప్పుదోవ పట్టిస్తున్నాయని, వాటి నిర్మూలనకు ప్రజలు సహకరించాలని కోరారు. గంజాయి వినియోగం లేదా సరఫరాపై సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేయాలని సూచించారు. గంజాయి రహిత కోదాడ కోసం అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# పేదల సొంతింటి కల సాకారం

## - ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి



కోదాడ, జూన్ 1(వుదయం ) : కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సొంతింటి కలను నిజం చేసిందని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పైలట్ ప్రాజెక్టులో భాగంగా కోదాడ నియోజకవర్గంలోని గుడిబండ గ్రామంలో నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లను సోమవారం సర్పంచ్ మందుల నాగయ్యతో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన పేద కుటుంబాలకు గౌరవప్రదమైన నివాసం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. పేదల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తూమాటి వరప్రసాద్ రెడ్డి, ఉప సర్పంచ్ ఇర్ల జయసింహారెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఇర్ల నరసింహారెడ్డి, సీఎం శ్రీను, మాదాసి నాగరాజు, నర్సిరెడ్డి, వంశీ, కుక్కడపు సైదులు, సోమపంగు శ్రీను, గామయ్య, ఇస్సాకు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ఉత్తమ ఉద్యోగులు వీరే...




ఇల్లందు మే 1 (వుదయం) : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉద్యోగులకు సన్మానం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాలోని వివిధ గనులు మరియు విభాగాలలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులలో అత్యుత్తమ ప్రతిభ, క్రమశిక్షణ, పనితీరు కనబరిచిన ఉద్యోగులను ఉత్తమ ఉద్యోగులుగా ఎంపిక చేసినట్లు ఏరియా జనరల్ మేనేజర్ వీసం కృష్ణయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉద్యోగులు విధుల పట్ల చూపిన అంకితభావం, కష్టపడి పనిచేసే తత్వం, క్రమశిక్షణను గుర్తించి సింగరేణి సంస్థ వారిని ఉత్తమ ఉద్యోగులుగా ఎంపిక చేసిందని అన్నారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో కూడా మరింత సమర్థవంతంగా పనిచేసి తోటి ఉద్యోగులకు ఆదర్శంగా నిలవాలని సూచించారు. అలాగే ఉద్యోగుల విజయాలలో వారి కుటుంబ సభ్యుల సహకారం కూడా ఎంతో ముఖ్యమైనదని పేర్కొన్నారు.

ఇల్లందు ఏరియా ఉత్తమ ఉద్యోగులు: ఏరియా ఉత్తమ అధికారి

యల్. అశోక్, ఈ, ఎం విభాగం, కెఓసి-2

ఇల్లందు ఏరియా తరపున ఉత్తమ అధికారిగా ఎంపికైన యల్. అశోక్ ని కొత్తగూడెంలోని ప్రకాశం స్టేడియంలో నిర్వహించే కేంద్ర స్థాయి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో సన్మానించనున్నారు.

ఉత్తమ ఉద్యోగి

పి. రామకృష్ణ, హెడ్ ఓవర్‌మ్యాన్, కెఓసి-2

ఇల్లందు ఏరియాకు చెందిన ఉత్తమ ఉద్యోగులను స్థానిక జేకే కాలనీలోని బ్లాక్ డైమండ్ స్టేడియంలో నిర్వహించనున్న 12వ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా ఏరియా జనరల్ మేనేజర్ చేతుల మీదుగా సన్మానించి ప్రశంసాపత్రాలు అందజేయనున్నారు. ఈ కార్యక్రమానికి ఉద్యోగులు తమ కుటుంబ సభ్యులతో సహా పెద్ద సంఖ్యలో హాజరై వేడుకలను విజయవంతం చేయాలని ఏరియా యాజమాన్యం కోరింది.

# యాదాద్రి భువనగిరి జిల్లా గ్రామపంచాయతీ కార్మికులు గుర్తుకు రావడం లేదా?: దాసరి పాండు

## తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి గ్రామపంచాయతీ కార్మికులు వారి సమస్యలు గుర్తుకు రావట్లేదా ? అని తెలంగాణ గ్రామ పంచాయతి వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు దాసరి పాండు అన్నారు. ఈరోజు న సిఐటియు ఆధ్వర్యంలో భువనగిరి ఎంపీడీవో కార్యాలయం ముందు పెండింగ్ వేతనాలు చెల్లించాలని సమస్యలు పరిష్కరించాలని ధర్నా చేసి ఇంచార్జ్ ఎంపీడీవో దయాకర్ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా దాసరి పాండు మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు గుర్తు రావడంలేదని అధికారులు కి వచ్చే ముందు గత ప్రభుత్వం చేతగాని ప్రభుత్వం మీ సమస్యలు పరిష్కారం చేయడం లేదు రెగ్యులర్ గా వేతనం చెల్లించడం లేదు పెరుగుతున్న ధరలకు అనుకూలంగా వేతనాలు పెంచడం లేదు మీ సమస్యలు పరిష్కారం కావాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావాల్సిందేనని ఎన్నికల కంటే ముందు గ్రామపంచాయతీ కార్మికులు సమ్మె చేస్తున్న సందర్భంగా టెంట్లువద్దకు వచ్చి అనేక మాయ మాటలుమాట్లాడి అధికారంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్యమంత్రి మంత్రులు ఎమ్మెల్యేలు గార్లు నేడు గ్రామపంచాయతీ కార్మికులు వారి సమస్యలు కనీసం గురించి రావట్లేదని ఆ సందర్భంగా ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదని రోజు రాష్ట్ర ముఖ్యమంత్రి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని రాష్ట్ర అభివృద్ధి చెందుతుందని మాట్లాడడం జరుగుతున్నది ప్రభుత్వం తీసుకొస్తున్న అన్ని సంక్షేమ పథకాలు అమలు చేయడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తున్న గ్రామపంచాయతీ కార్మికులు ఎందుకు గురుతువు రావడం లేదని దీనితో పాటు గ్రామాలను శుభ్రం చేసి సమయానికి ప్రజలను అన్ని రకాల సదుపాయాలు అందించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతున్న గ్రామపంచాయతీ కార్మికుల పట్ల ఎందుకు నీకు నిర్లక్ష్యమని వారు ప్రశ్నించారు ఇటీవల కాలంలో వేతనాలు పెందుతున్న అని గొప్పలు మాట్లాడుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి గారు కార్మికులు అంటే గ్రామపంచాయతీ కార్మికులు కాదా నీ దృష్టిలో పారిశ్రామిక కార్మికులకు జీతాలు పెంచుతున్నామని చెబుతూ శాస్త్రీయంగా పెంచకుండా ఉన్న జీతం తగ్గించింది కనీసం గ్రామపంచాయతీ కార్మికులకు జీతాలను కూడా పెంచకుండా మోసపూరిత మాటలు మాట్లాడడం సరైనది కాదని చిత్తశుద్ధితో ఇప్పటికైనా ఏళ్ల తరబడిగా పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు పెరుగుతున్న ధరల కనుకూలంగా వేతనాలు పెంచాలని రెగ్యులర్ గా వేతనాలు చెల్లించాలని బకాయిగా ఉన్న వేతనాలు ఇవ్వాలని రిజిస్ట్రేషన్ కాని కార్మికుల పేర్లు నమోదు చేసుకోవాలని ఇన్సూరెన్స్ సౌకర్యాలు కల్పించాలని అధికారులు వేధింపులు ఆపాలని కార్మిక చట్టాలు కార్మికులకు పనిముట్లు సబ్బులు నూనెలు ఇవ్వాలని కార్మిక చట్టాలు అమలు చేసి ఈఎస్ఐ పీఎఫ్ గ్రా డ్యూటీ పెన్షన్ సౌకర్యం కల్పించాలని కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు బొల్లేపల్లి స్వామి నాయకులు శంకర్ ఐలయ్య సత్తయ్య సంజీవ తదితరులు పాల్గొన్నారు

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

## సోమవారం ప్రజావాణిలో 103 దరఖాస్తులు

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశం



సూర్యాపేట జూన్: 1 (వుదయం ప్రతినిధి) : ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సాగుతున్న ప్రజావాణి కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, అందిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి అనంతరం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన కలెక్టర్, ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా, డివిజన్ స్థాయి దరఖాస్తులను తప్పనిసరిగా ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేయాలని స్పష్టం చేశారు. పాత పోర్టల్‌లో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని, కొత్త దరఖాస్తులను వెంటవెంటనే నమోదు చేయాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా, నిర్ణీత గడువులోగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. డివిజన్ స్థాయి ప్రజావాణికి అన్ని శాఖల డివిజనల్ అధికారులు తప్పనిసరిగా హాజరయ్యేలా జిల్లా అధికారులు పర్యవేక్షించాలన్నారు. స్థానిక సమస్యలు స్థానికంగానే పరిష్కారమైతే ప్రజలకు ఇబ్బందులు తప్పుతాయని కలెక్టర్ పేర్కొన్నారు. సోమవారం జరిగిన ప్రజావాణిలో మొత్తం 103 దరఖాస్తులు అందాయి. వాటిలో భూ సమస్యలకు సంబంధించినవి 57, డీపీఓ 6, మున్సిపాలిటీ 6, డీడబ్ల్యూఓ 4, మిగిలిన 30 దరఖాస్తులు వివిధ శాఖలకు చెందినవి. వాటిని పరిష్కారం కోసం సంబంధిత శాఖలకు పంపినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి. హరి సింగ్, డీఏఓ, డీఎంహెచ్ఓ వెంకటరమణ, డీఈఓ అశోక్, డీసీఓ ప్రవీణ్, డీవైఎస్ఓ వెంకటరెడ్డి, ఎస్సీ సంక్షేమ అధికారి దయానందరాణి తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ప్రతి సోమవారం పోలీస్ ప్రజావాణి

## - ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు డీఎస్పీ కార్యక్రమం




సూర్యాపేట జూన్: 1 (వుదయం ప్రతినిధి) : సూర్యాపేట డివిజన్ కార్యాలయంలో సోమవారం డీఎస్పీ ప్రసన్న కుమార్ ఆధ్వర్యంలో పోలీస్ ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాధితుల నుంచి ఫిర్యాదులు స్వీకరించిన డీఎస్పీ, వారితో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సంబంధిత సమస్యలను వెంటనే పరిష్కరించేలా అధికారులకు ఆదేశాలు జారీ చేసి బాధితులకు భరోసా కల్పించారు. ఈ సందర్భంగా డీఎస్పీ ప్రసన్న కుమార్ మాట్లాడుతూ, ఎస్పీ నరసింహ ఐపీఎస్ ఆదేశాల మేరకు ప్రతి సోమవారం డివిజన్ స్థాయి పోలీస్ ప్రజావాణి నిర్వహిస్తున్నామని ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్నామని తెలిపారు. "ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాం. ఎలాంటి సమస్య ఉన్నా నేరుగా మమ్మల్ని సంప్రదించవచ్చు" అని ఆయన పేర్కొన్నారు.

# ఇల్లందు ఏరియా బొగ్గు ఉత్పత్తి వివరాలు



ఇల్లందు, మే 1,(వుదయం) : ఇల్లందు ఏరియా జిఎం కార్యాలయంలో సోమవారం ఏర్పాటుచేసిన సమీక్షా సమావేశంలో మే నెల బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత వివరాలను ఏరియా జి.యం కృష్ణయ్య తెలిపారు. మే-2026 నెలకు నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి 2.60 లక్షల టన్నులకు గాను 1.63 లక్షల టన్నుల బొగ్గు తీసి మొత్తం 63 శాతం ఉత్పత్తి చేయడం జరిగిందన్నారు. 0.86 లక్షల టన్నులు రోడ్డు మార్గం ద్వారా మరియు ఆర్.సి.హెచ్.పి ద్వారా 1.06, ఇల్లందు ఏరియా లో మొత్తం 1.92 లక్షల టన్నుల బొగ్గు బట్వాడా చేయడం జరిగింది. అదేవిధంగా ఇల్లందు ఏరియాకు కేట0చిన వార్షిక బొగ్గు లక్ష్యం 5.20 లక్షల టన్నులకు గాను 3.62 లక్షల టన్నులు బొగ్గు ఉత్పత్తి చేసి 70% ఉన్నాము. రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తికి కృషి చేసిన సంబంధిత అధికారులు, సూపర్వైజర్స్, యూనియన్ నాయకులకు మరియు ఉద్యోగులకు జి.యం ప్రత్యేక అభినందనలు తెలిపారు

# పనుల నాణ్యతలో రాజీ పడకుండా నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని..



అశ్వాపురం.వుదయం ప్రతినిధి జూన్: 1 : రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న సీతారామ ఎత్తిపోతల పథకం పనుల పురోగతిని పరిశీలించేందుకు రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావుభద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలంలోని మరేళ్లపాడు అదనపు పంప్‌హౌస్‌ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుపాల్గొని ప్రాజెక్టు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పంప్‌హౌస్ నిర్మాణ పనులు, మోటార్ల ఏర్పాటు, విద్యుత్ వ్యవస్థలు, నీటి ఎత్తిపోతల సామర్థ్యం మరియు ప్రాజెక్టు పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. పనుల నాణ్యతలో రాజీ పడకుండా నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, సీతారామ ప్రాజెక్టు తెలంగాణ రైతాంగానికి వరంగా నిలవబోతుందని పేర్కొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు



భద్రాచలం, జూన్ 1 (వుదయం ప్రతినిధి): భద్రాచలం నియోజకవర్గంలోని దుమ్ముగూడెం మండల పరిధిలోని నరసాపురం, లచ్చిగూడెం, లక్ష్మీనగరం, నారాయణరావుపేట గ్రామాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్లు పథకం కింద నూతనంగా గృహాలను నిర్మించుకున్న 12 మంది లబ్ధిదారుల గృహప్రవేశ కార్యక్రమాలు సోమవారం ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు హాజరై లబ్ధిదారులతో కలిసి గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికి పూలమాలలు వేసి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి నూతన గృహాలను ప్రారంభించారు. ఇంటి యజమానులతో కలిసి ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ, పేదలకు సొంతింటి కలను సాకారం చేయడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. గతంలో ఎన్నో సంవత్సరాలుగా అద్దె ఇళ్లలో, తాత్కాలిక నివాసాల్లో జీవనం సాగించిన నిరుపేద కుటుంబాలు నేడు తమ సొంత ఇంటిలో గృహప్రవేశం చేయడం ఎంతో ఆనందదాయకమని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్లు పథకం ద్వారా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి నాణ్యమైన గృహం అందేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, రోడ్లు, తాగునీరు, విద్యుత్, విద్య, వైద్యం వంటి మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని వివరించారు. తమ కుటుంబానికి సొంత ఇంటి కల నెరవేరడంతో లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావుకు కృతజ్ఞతలు తెలియజేశారు. తమ జీవితంలో ఈ రోజు మరువలేని రోజుగా నిలిచిపోతుందని భావోద్వేగంతో పేర్కొన్నారు. అనంతరం లబ్ధిదారుల కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు, గ్రామ పెద్దలు, మహిళా సంఘాల ప్రతినిధులు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

